**'డే విత్ సీబీఎన్'..**
సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసిన వారిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ఒక రోజంతా ఉండే అవకాశాన్ని తెలుగుదేశం పార్టీ కల్పించింది. ఈ కాన్సెప్ట్ తో రూపొందించిన 'డే విత్ సీబీఎన్' కార్యక్రమంలో భాగంగా స్వీడన్ కు చెందిన ఎన్నారై ఉన్నం నవీన్ కుమార్ ను సీఎం చంద్రబాబు తన ఇంటికి ఆహ్వానించా

# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

**నన్ను దాచిపెట్టినట్లు ప్రచారం చేశారు**
నేను హైదరాబాద్‌లోనే ఉన్నాను... లైవ్ ఇంటర్వ్యూలు ఇస్తున్నానని ప్రముఖ సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ అన్నారు. ఏపీలో తనపై నమోదైన వివిధ కేసులు, తన గురించి పోలీసులు వచ్చారనే అంశంపై ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడారు. తనను అరెస్ట్ చేస్తే కనుక జైలుకు వెళతానని... అక్కడ ఖైదీలతో స్నేహం చేసి నాలుగు సినిమా కథలు రాసుకుంటానని తెలిపారు.

సూర్యాపేట | మంగళవారం | 3-12-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 299 | పేజీలు: 4 | వెల: రూ.1/-



## విభజన అంశాలపై ఏపీ, తెలంగాణ సీఎస్‌ల భేటీ...

- దాదాపు రెండు గంటల పాటు సాగిన అధికారుల సమావేశం
- లేబర్ సెస్ పంపకానికి కుదిరిన అంగీకారం
- డ్రగ్స్ నివారణపై సంయుక్త కమిటీ వేయాలని నిర్ణయం

హైదరాబాద్,డిసెంబర్2,(నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్ పునర్విభజన అంశాలపై జరిగిన రెండు రాష్ట్రాల సీఎస్‌ల సమావేశంలో మూడు అంశాలు కొలిక్కి రాగా, విద్యుత్ బకాయిల అంశం మాత్రం తేలలేదు. విభజన అంశాలపై చర్చించేందుకు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారుల కమిటీ ఈరోజు ఏపీలో భేటీ అయింది. ఇరురాష్ట్రాల సీఎస్‌ల నేతృత్వంలో అధికారుల కమిటీ దాదాపు రెండు గంటల పాటు సమావేశమైంది.రూ.861 కోట్ల మేర లేబర్ సెస్‌ను ఏపీ-తెలంగాణ మధ్య పంపకానికి అంగీకారం కుదిరింది. ఈ పన్నుల పంపకాలపై ఇరు రాష్ట్రాల శాఖల అధికారులు సమావేశమై ఓ నిర్ణయానికి రావాలని అభిప్రాయపడినట్లుగా తెలుస్తోంది. 9, 10వ షెడ్యూల్ సంస్థల ఆస్తులు, అప్పులు పంపకాల అంశం కూడా తేలలేదు.ఉద్యోగుల మార్పిడిపై కూడా ఈ సమావేశంలో చర్చ జరిగింది. డ్రగ్స్ నివారణపై సంయుక్త కమిటీ వేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. పోలీస్, ఎక్సైజ్ శాఖలతో సంయుక్త కమిటీ వేయాలని నిర్ణయించారు. విభజన అంశాలపై చర్చించేందుకు మరోసారి భేటీ కావాలని సీఎస్‌లు నిర్ణయించారు.

# మా తలరాతలు మార్చిన మీరే ఈ ప్రభుత్వాన్ని కూడా కాపాడుకోవాలి

- పది నెలల్లోనే అద్భుతాలు జరుగుతాయా? అన్న సీఎం
- ప్రభుత్వంపై జరుగుతోన్న విషప్రచారాన్ని తిప్పికొట్టాలని ప్రజలకు పిలుపు
- తెలంగాణ సమాజమే మా కుటుంబమన్నసీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్2,(నిజంచెపుతాం) కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలే అవుతోందని, ఈ పది నెలల్లోనే అద్భుతాలు జరుగుతాయా? అయినా ఈ కాలంలో మనం చేయాల్సింది చేశామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై జరుగుతోన్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మీరు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే అన్నారు.ఈ ప్రభుత్వం కష్టం మీద వచ్చిందని చెప్పడం లేదని, కానీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయించడం ద్వారా మా తలరాతను మార్చి పెద్ద బాధ్యతలు ఇచ్చారని, కాబట్టి విషప్రచారాన్ని కూడా తిప్పికొట్టే బాధ్యత మీదే అన్నారు. నల్లచట్టాలు తెచ్చిన మోదీ, వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్ ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.

### మేం పని మీద దృష్టి సారించాం....

సీఎంగా తన పనిని ఆపి పక్కన పెడితే... అభివృద్ధి ఆగిపోతుందన్నారు. అందుకే తాను పని మీద దృష్టి సారించానన్నారు. మీరు (కార్యకర్తలు, ప్రజలు) భుజాలపై మోస్తేనే తాము అధికారంలో కూర్చున్నామన్నారు. మాకు కుర్చీ రావడానికి కారణం ఈ ప్రజలు, కార్యకర్తలే అన్నారు. కాబట్టి ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత మీదే అన్నారు. అందుకే ప్రతిపక్షం చేసే తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టే బాధ్యత కూడా మీదేనని సభకు వచ్చిన వారిని ఉద్దేశించి అన్నారు.





## హైదరాబాదులో అదిరిపోయేలా పుష్ప-2 ప్రీ రిలీజ్ ఈవెంట్

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ కాంబోలో వస్తున్న పుష్ప-2 ది రూల్ డిసెంబరు 5న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఇప్పటికే పాట్నా, కొచ్చి, ముంబయి నగరాల్లో భారీ ఈవెంట్లతో పుష్ప టీమ్ హంగామా చేసింది. ఈ క్రమంలో నేడు హైదరాబాదులో గ్రాండ్ గా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఏర్పాటు చేశారు. యూసుఫ్ గూడ పోలీస్ గ్రౌండ్స్ లో పుష్ప-2 ప్రీ రిలీజ్ ఈవెంట్ కు వేలాదిగా ఫ్యాన్స్ తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి హీరో అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్, హీరోయిన్ రష్మిక మందన్న, యువ నటి శ్రీలీల తదితరులు హాజరయ్యారు. అంతేకాదు, దర్శకులు రాజమౌళి, గోపీచంద్ మలినేని, బుచ్చిబాబు సానా కూడా విచ్చేశారు.

# తడిచిన ధాన్యం... కొనుగోలు చేయండి...

## ఫెయింజల్ తుపానుపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష

**బంగాళాఖాతంలో ఫెయింజల్ తుపాను తీరం దాటినప్పటికీ ఏపీలో పలు చోట్ల వర్షాలు**
**మరో రెండ్రోజులు అప్రమత్తంగా ఉండాలన్న చంద్రబాబు**

అమరావతి,డిసెంబర్2,(నిజం చెపుతాం) బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెయింజల్ తుపాను తీరం దాటినప్పటికీ ఏపీలో వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా, దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో నేడు కూడా పలు చోట్ల వర్షపాతం నమోదైంది. ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. తుపాను అనంతరం వాతావరణ పరిస్థితుల కారణంగా, వర్షాల ప్రభావం ఇంకా తొలగిపోలేదని, మరో రెండు రోజులు జాగ్రత్తగా ఉండాలని చంద్రబాబు స్పష్టం చేశారు. భారీ వర్షాలు కురిసిన జిల్లాల్లో దెబ్బతిన్న పంటలను గుర్తించి నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించారు. దీనికి సంబంధించిన అంచనాల ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. తడిచిన ధాన్యం కూడా కొనుగోలు చేయాలని, రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీలో 53 మండలాలపై తుపాను ప్రభావం పడిందని, సహాయ శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలను తరలించామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో ఈ సమీక్ష జరిగింది.





## ఫ్లోర్ లీడర్లతో లోక్ సభ స్పీకర్ సమావేశం...

- పార్లమెంటు ఉభయ సభల్లో ప్రతిష్టంభన
- ఫ్లోర్ లీడర్లతో చర్చించిన లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా
- అందరూ ఏకాభిప్రాయానికి వచ్చారన్న కేంద్రమంత్రి కిరణ్ - రిజిజుమావేశం...

పార్లమెంటు కార్యకలాపాల్లో ప్రతిష్టంభన ఏర్పడడం పట్ల సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో... లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా నేడు అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో సమావేశం నిర్వహించారు. టీడీపీ నుంచి లావు శ్రీకృష్ణదేవరాయలు, కాంగ్రెస్ నుంచి గౌరవ్ గోగోయ్, డీఎంకే నుంచి టీఆర్ బాలు, ఎన్సీపీ నుంచి సుప్రియా సూలే, సమాజ్ వాదీ పార్టీ నుంచి ధర్మేంద్ర యాదవ్, జేడీయూ నుంచి దిలేశ్వర్ కమాయిత్, ఆర్జేడీ నుంచి అభయ్ కుష్వాహా, తృణమూల్ నుంచి కల్యాణ్ బెనర్జీ, శివసేన (ఉద్ధవ్ థాకరే) నుంచి అర్వింద్ సావంత్,

## లగచర్ల కలెక్టర్‌పై దాడి ఘటనలో నిందితుడు సురేశ్‌కు పోలీస్ కస్టడీ

- రెండు రోజుల పాటు పోలీస్ కస్టడీకి అనుమతించిన కోర్టు
- నేడు, రేపు, విచారించనున్న న్యాయస్థానం
- దాడి ఘటనలో గత నెల 19న న్యాయమూర్తి ఎదుట లొంగిపోయిన సురేశ్



వికారాబాద్,డిసెంబర్2,(నిజం చెపుతాం) వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్‌పై దాడి కేసులో నిందితుడు సురేశ్‌ను కొడంగల్ కోర్టు పోలీస్ కస్టడీకి అనుమతించింది. లగచర్ల ఘటనలో సురేశ్ ఏ2 నిందితుడిగా ఉన్నాడు. రెండు రోజుల పాటు విచారణకు అనుమతించడంతో రేపు, ఎల్లుండి పోలీసులు అతనిని విచారించనున్నారు.లగచర్లలో కలెక్టర్, అధికారులపై దాడి కేసులో ఏ2 నిందితుడు సురేశ్ రాజ్ గత నెల 19న కొడంగల్ కోర్టులో న్యాయమూర్తి ఎదుట లొంగిపోయాడు. ఈ కేసులో అరెస్టైన నిందితులకు జడ్జి 14 రోజుల రిమాండ్ విధించారు. నిందితులను సంగారెడ్డి జైలుకు తరలించారు. ఈ కేసులో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిపై ప్రధాన నిందితుడిగా అభియోగం మోపిన పోలీసులు అతనిని కూడా అరెస్ట్ చేశారు.

## మత్తు పదార్థాలు కలిపి మావోయిస్టులను ఎన్‌కౌంటర్ చేశారనేది అబద్ధం

- నిన్న తెల్లవారుజామున ఏటూరు నాగారంలో ఎన్‌కౌంటర్
- భోజనంలో మత్తు పదార్థాలు కలిపి ఆ తర్వాత ఎన్‌కౌంటర్ చేశారని ఆరోపణలు
- పోలీసులపై మావోయిస్టులు కాల్పులు జరిపాకే ఎన్‌కౌంటర్ జరిగిందన్న డీజీపీ

ములుగు,డిసెంబర్2,(నిజం చెపుతాం) ములుగు జిల్లా ఏటూరు నాగారంలో భోజనంలో మత్తు పదార్థాలు కలిపి ఆ తర్వాత మావోయిస్టులను ఎన్‌కౌంటర్ చేశారనే ఆరోపణలపై తెలంగాణ డీజీపీ జితేందర్ స్పందించారు. మావోయిస్టులపై విష పదార్థాలు ప్రయోగించామని చేస్తోన్న ఆరోపణల్లో నిజం లేదన్నారు. మావోయిస్టులు స్పృహ కోల్పోయాక కాల్పులు జరిపారని చెప్పడం సరికాదన్నారు.పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులపై మావోయిస్టులు అత్యాధునిక ఆయుధాలతో కాల్పులు జరిపారని, దీంతో పోలీసులు కూడా కాల్పులు జరపగా... ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారన్నారు. హైకోర్టు, ఎన్‌హెచ్ఆర్‌సీ సూచనల మేరకు శవపరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. ఎన్‌కౌంటర్ కేసు దర్యాప్తు అధికారిగా వేరే జిల్లా డీఎస్పీని నియమించామన్నారు.నిన్న తెల్లవారుజామున ములుగు జిల్లా ఏటూరునాగారంలో ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఓ మహిళా సహా ఏడుగురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో నర్సంపేట-ఇల్లందు ఏరియా కమిటీ కార్యదర్శి కుర్సం మంగు అలియాస్ భద్రు, ఏటూరునాగారం-మహాదేవ్‌పూర్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఈగోలపు మల్లయ్య అలియాస్ మధు కూడా ఉన్నారు. మృతుల్లో ఆరుగురు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందినవారే.



## మిర్యాలగూడలో సంఘం డైరీకి వ్యతిరేకంగా పాడి రైతుల ఆందోళన



మిర్యాలగూడ డిసెంబర్ 2 (నిజం న్యూస్)

నల్గొండ జిల్లా, మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ సంఘం డైరీ వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. గతంలో వీటి డైరీగా ఉన్న ఈ సంస్థను బ్యాంక్ బకాయిల కారణంగా వేలంలో సంఘం డైరీ యాజమాన్యం దక్కించుకుంది. అయితే, లక్షల రూపాయల బకాయిలను చెల్లించకుండానే డైరీ ప్రారంభించేందుకు ప్రయత్నం చేయడంపై పాడి రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఘర్షణతో ఉద్రిక్త పరిస్థితులు: వందలాది మంది రైతులు డైరీ వద్ద నిరసన తెలుపుతూ బైఠాయించారు. బకాయిలను పరిష్కరించకుండా ప్రారంభం చేయవద్దని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతులు, సెక్యూరిటీ సిబ్బందికి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది . కొన్ని చోట్ల తోపులాట కూడా జరిగింది. రైతుల ప్రాతినిధ్యాలు రూ.30 కోట్ల ఆస్తులను తక్కువ ధరకు కొనుగోలు చేయడంపై ఆందోళన వ్యక్తం చేశాయి.

ప్రజల ఇబ్బందులు: ఆందోళనల కారణంగా ట్రాఫిక్ జామ్ అవ్వడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితులపై సంబంధిత అధికారులు స్పందించాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడ్డారు.

## మిర్యాలగూడ డాక్టర్ మూసా ఆలీ ఖాన్ కు అరుదైన గౌరవం




మిర్యాలగూడ డిసెంబర్ 2 (నిజం న్యూస్)

మిర్యాలగూడకు చెందిన ప్రముఖ నటుడు, నిర్మాత, సామాజిక వేత్త డాక్టర్ మూసా ఆలీ ఖాన్ భారతీయ నాట్య కళా వైభవం కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఆర్ కె కళా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రంజిత్ ఆధ్వర్యంలో విశ్వ ఆర్ట్స్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన కళారంగానికి చేసిన కృషిని గుర్తించి ప్రత్యేక సత్కారం అందించారు.ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న పలువురు కళాకారులకు డాక్టర్ మూసా ఆలీ ఖాన్ స్వయంగా పురస్కారాలను ప్రదానం చేశారు.ఈ గౌరవానికి స్పందిస్తూ డాక్టర్ మూసా ఆలీ ఖాన్ మాట్లాడుతూ, “ఈ సత్కారం నా మీద మరింత బాధ్యతను పెట్టింది. కళారంగంలో మరింత కృషి చేయాలనే ప్రేరణనిచ్చింది. ఈ అవార్డు నాకు వెన్నంటి నిలిచిన మిత్రులు, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా, సినిమా జర్నలిస్టులు, పిఆర్ ఓలు, నా సహకళాకారులు, గాయనీ గాయకులు, సాహితీ ప్రియులందరికీ అంకితం. మీ అందరి మద్దతు నాకు ఎంతగానో దిశానిర్దేశం చేస్తోంది,” అని ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ప్రముఖులు, కళా ప్రియులు పాల్గొని ఘనంగా నిర్వహించారు.

## అందరికి విద్య,వైద్యం,ఆర్థికం అందించటమే జై భీమ్ లక్ష్యం : మాసపాక మహేష్.



తుర్కపల్లి, డిసెంబర్ 02(నిజం చెపుతాం) :

జై భీమ్ సేవ సంఘం తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు మందాల స్వామి ఆధ్వర్యంలో గ్రామ సంఘం అధ్యక్షుడు మాస పాక మహేష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఆయన మాట్లాడుతూ అందరు విద్యా వైద్యం ఆర్థికంగా ఎదగడమే ముఖ్య లక్ష్యం అని ఆయన అన్నారు. మండలంలోని నాగయిపల్లి గ్రామంలో సోమవారం జై భీమ్ సంఘ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం విద్య, వైద్య, ఆర్థిక పరం గ ఎదగాలని ఈ సంఘాలను జై భీమ్ వ్యవస్థాపకులు మందాల స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకుని నాగయిపల్లి గ్రామం లో పొదుపు లు చేసుకుంటూ చిట్టి లు నడిపిస్తునమాని సుమారు ఇప్పటి వరకు మొత్తం 16 లక్షల 50 వేలు రూపాయలు సంఘం లో ఉన్నాయని, ఎవరైనా నిరుపేద కుటుంబం లో వ్యక్తి జరిపోతే ఆ కుటుంబాన్ని ఆర్థికం గ ఆదుకుంటున్నాము అని, అనాథ పిల్లల చదువుకి సంబంధించిన మెటీరియల్ అందిస్తునమాని తెలిపారు. అనంతరం జై భీమ్ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు మాసపాక అమృత మాట్లాడుతూ..... ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలి అంటే మహిళలే ప్రధాన పాత్ర పోషించాలి అన్నారు. అందుకోసమే జై భీమ్ సేవ సంఘం తెలంగాణ వారి ఆధ్వర్యంలో మహిళా సంఘాలు ఏర్పాటు చేసాము అని తెలిపారు.మండలం నాగయిపల్లి తో పాటు, మాదాపూర్, పల్లెపహాడ్, ముల్కలపల్లి, వెంకటాపూర్, కొండాపూర్, చిన్న లక్ష్మాపూర్ గ్రామాలలో సంఘాలు ఏర్పాటు చేసాము అన్నారు. జై భీమ్ సేవ సంఘం ఆధ్వర్యంలో సంఘాలు ఏర్పాటు చేసుకున్నాక చాలా కార్యక్రమ లు నిర్వహిస్తునమాని, అంబేద్కర్ జయంతి, వర్ధంతి లు నిర్వహిస్తున్నాము అని ఆమె అన్నారు అవే కాకుండా మహిళలు సంఘం నుండి డబ్బులతో నెలవారీగా ఆదాయం వచ్చే ఉపాధి పనులు చేసుకుంటూ ఆర్థికం గ ఎదుగుతునామాని, ఇలా ప్రతి కుటుంబం ఎదగటానికి ఈ జై భీమ్ సేవ సంఘం చాలా సహాయకం గ ఉందనారు.ఈ సందర్బంగా వ్యవస్థపాక అధ్యక్షుడు మందాల స్వామి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఈ సేవలు తెలంగాణ రాష్ట్రము మొత్తం గ్రామాలకు జై భీమ్ సంఘం కార్యక్రమాలు అందిస్తూ,అంబేద్కర్ ఆశయం ను బావితరాలకు ఉపయోగపడే విదముగా చూడాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు మాసపాక కుమార్,మాసపాక లక్ష్మి, మాజి అధ్యక్షుడు మాసపాక ఎల్లేష్, మాసపాక వెంకటేష్, మాసపాక రవి, మాసపాక విజయ్, నగేష్, నర్సింహులు, మధు, ఎల్లం, హర్షిత, సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కష్టాలకు వెంటనే పరిష్కారం ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయాలి

### -మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ డిసెంబర్ 2 (నిజం న్యూస్)

దామరచర్ల మండలంలోని పనులు నిలిచిపోయిన కొండ్రపోల్ - కేశవాపురం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఈరోజు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) సందర్శించారు. ఇరిగేషన్ అధికారులు, గ్రామస్థులు, రైతులతో కలిసి ప్రాజెక్టు పరిసరాలను పరిశీలించిన ఆయన, రైతుల సమస్యలు తెలుసుకున్నారు.

అనంతరం కాంట్రాక్టర్‌ను ప్రశ్నిస్తూ, “మూడు సంవత్సరాలుగా రైతులకు నష్టపరిహారం ఎందుకు చెల్లించలేదు?” అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టును మరో సంవత్సరం లోపు పూర్తి చేయాలని స్పష్టం చేస్తూ, బిల్లుల విషయంలో ఆలస్యం జరుగుతే ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడతామని, కానీ పనులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగకూడదని చెప్పారు.ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతూ ప్రాజెక్టు పూర్తి స్థితి, మిగిలిన పనుల వివరాలు వెంటనే అందజేయాలని సూచించారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## దేశ రక్షణ సామాజిక సేవే ఆర్.ఎస్.ఎస్. లక్ష్యాలు

మంత్రి ప్రగడ శ్రీధర్



ఆలేరు డిసెంబర్ 2 (నిజం చెపుతాం)

హిందూ సంఘటన,దేశ రక్షణ మరియు సామాజిక సేవ లక్ష్యాలుగా రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ పనిచేస్తుందని ఆర్.ఎస్.ఎస్ నల్లగొండ విభాగ్ కార్యవాహ మంత్రి ప్రగడ శ్రీధర్ అన్నారు.1925 వ సంవత్సరంలో ప్రారంభించబడిన ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకొంటున్న సందర్భంగా ఆలేరు పట్టణంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ అంటే గిట్టని సంస్థలు ఎన్ని ఆటంకాలు కలిగించినా అన్నిటిని అధిగమించీ తన కార్యకలాపాలను నిరాటంకంగా కొనసాగిస్తూ వస్తోందని అన్నారు.ఆర్ఎస్ఎస్ అంటే గిట్టని లోక నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఎమర్జెన్సీ సమయంలో జైల్లో తనతోపాటు ఉన్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తల క్రమశిక్షణ,అంకితభావాలను చూసి ఆర్ఎస్ఎస్ అంటే “రెడీ ఫర్ సెల్ఫ్ లెస్ సర్వీస్” అని కొత్త నిర్వచనంతో శ్లాఘించడం మరచిపోకూడదని అన్నారు.మనమంతా శాఖలను పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమానికి ముందు పట్టణ వీధుల్లో స్వయం సేవకులతో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండిరాజుల శంకర్,కమటం రమేశ్,కటకం లక్ష్మణ్,కుండె మధు,పత్తి ఆదర్శ్,చిరిగె శ్రీనివాస్,కుమార్,బడుగు జహంగీర్,పసుపునూరి వీరేశం,తోట మల్లయ్య,గంగేశ్,సృజన్,పల్ల జోగిరెడ్డి,పాశం శంకర్,కొత్త బాల్రెడ్డి,తరిగొప్పుల రమేశ్,బందెల సుభాష్,గంగదారి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



వనం శాంతి కుమార్ఆలేరు డిసెంబర్ 2 (నిజం చెపుతాం)

హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో డిసెంబర్ 10న నిర్వహించనున్న చేనేత పడుగు పేకల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతి కుమార్ పిలుపునిచ్చారు.చేనేత కార్మికుల

అధ్యయన యాత్రలో భాగంగా సోమవారం రాష్ట్ర కమిటీ సభ్యులతో కలిసి యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణం లో పర్యటించారు.చెన్న రాజేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఆయన చేనేత కార్మికులతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు సంబంధించిన పలు సంక్షేమ పథకాలను ఎత్తివేసిందని ఆరోపించారు.గతంలో రెండు వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించేవారని ఇప్పుడు రూ.200 కోట్లు మాత్రమే కేటాయిస్తున్నారని తెలిపారు.చేనేత కార్మికుల అభివృద్ధి కోసం వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని,చేనేత వస్త్ర పరిశ్రమను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని దీంతో చేనేత కార్మికులు దుర్భర జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సమస్యల పరిష్కారం కోసం సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.చేనేత పడుగు పేకల ఆత్మీయ సదస్సుకు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముషం నరహరి,రాష్ట్ర కమిటీ సభ్యులు బోడ ఆంజనేయులు,పద్మశాలి పట్టణ అధ్యక్షులు పాశికంటి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ చింతకింది మురళి,చేనేత కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు గట్టు రాజు,మెరుగు శ్రీధర్,పద్మశాలి జిల్లా అధికార ప్రతినిధి గుజ్జ అశోక్,మెరుగు కృష్ణమూర్తి,చింతకింది పెంటయ్య,ఎలగందుల యాదగిరి,బేతి శ్రీనివాస్,ఆడెపు పురుషోత్తం,నారాయణ,సిద్ధులు,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## 13వ రోజు అయ్యప్ప స్వామి దేవాలయ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా...



మిర్యాలగూడ డిసెంబర్ 2 (నిజం న్యూస్)

మిర్యాలగూడ అయ్యప్ప స్వామి దేవాలయంలో 13వ రోజు అన్నప్రసాద వితరణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమం స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడుతోంది. ఈ రోజు పూజా కార్యక్రమాన్ని నేతాజీ మార్కెట్ చెందిన ఎన్.ఎస్.వి. రమేష్ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ముక్కాపాటి వెంకటేశ్వరరావు, చల్లా కృష్ణ, 25వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకిరామ్ రెడ్డి, సుబ్బారెడ్డి, మారుతి వెంకట్ రెడ్డి, ఐ మొబైల్ శ్రీనివాస్, మిత్ర హరీష్, నవీన్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అయ్యప్ప స్వామి భక్తుల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు భక్తుల నమ్మకాన్ని పెంచుతూ, సమాజానికి శ్రేయస్సు చేకూరుస్తాయని స్థానికులు పేర్కొన్నారు.

## కస్తూర్బా పాఠశాల సమస్య లను వెంటనే పరిష్కరించాలని, నల్గొండ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం



– నల్ల శ్రీకాంత్ జాంభవ్

చింతపల్లి డిసెంబర్ 02 నిజం చెపుతాం.

నిరుపేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన చింతపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో సరియైన మౌలిక వసతులు లేక విద్యార్థుల ప్రతినిత్యం సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడంలో విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, కస్తూర్బా పాఠశాల నిర్మించి కనీసం 10 సంవత్సరాలు కాస్తున్నప్పటికీ నేటికీ పాఠశాలలో త్రాగునీటి సమస్య, విద్యార్థులుగేమ్స్ ఆడుకునేందుకు క్రీడా సామాగ్రి, సరైన పరికరాలు సమకూర్చుకోవడం, ముఖ్యంగా కస్తూర్బా పాఠశాలకు చుట్టూ ప్రహరీ గోడ లేక రక్షా లేకుండా పోయిందని రాత్రి సమయంలో విద్యార్థినీలు బిక్కుబిక్కుమని కాలం గడపవలసి వస్తుందని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ప్రతినిత్యం సరియైన మెనూ పాటించుకోవడంతో విద్యార్థులు సరి అయిన భోజనం చేయలేక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆ వేదన వ్యక్తపరిచారు. నెలకు సబ్బుల బిల్లు, కాస్మోటిక్ బిల్లులు అందకపోవడంతో సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి హాస్టల్లో నెలకొన్న దని విద్యార్థులు ఆ సంఘ నాయకులకు మొరపెట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందవలసిన పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేసి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వారి డిమాండ్ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సరైన భోజనం అందించాలని వారు డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్, రాజు కుమార్, శివ,ఎంఎస్ఎఫ్ విద్యార్థి సంఘ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాల సమస్య లను వెంటనే పరిష్కరించాలని, నల్గొండ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం

– నల్ల శ్రీకాంత్ జాంభవ్

చింతపల్లి డిసెంబర్ 02 నిజం చెపుతాం.

నిరుపేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన చింతపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో సరియైన మౌలిక వసతులు లేక విద్యార్థుల ప్రతినిత్యం సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడంలో విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, కస్తూర్బా పాఠశాల నిర్మించి కనీసం 10 సంవత్సరాలు కాస్తున్నప్పటికీ నేటికీ పాఠశాలలో త్రాగునీటి సమస్య, విద్యార్థులుగేమ్స్ ఆడుకునేందుకు క్రీడా సామాగ్రి, సరైన పరికరాలు సమకూర్చుకోవడం, ముఖ్యంగా కస్తూర్బా పాఠశాలకు చుట్టూ ప్రహరీ గోడ లేక రక్షా లేకుండా పోయిందని రాత్రి సమయంలో విద్యార్థినీలు బిక్కుబిక్కుమని కాలం గడపవలసి వస్తుందని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ప్రతినిత్యం సరియైన మెనూ పాటించుకోవడంతో విద్యార్థులు సరి అయిన భోజనం చేయలేక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆ వేదన వ్యక్తపరిచారు. నెలకు సబ్బుల బిల్లు, కాస్మోటిక్ బిల్లులు అందకపోవడంతో సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి హాస్టల్లో నెలకొన్న దని విద్యార్థులు ఆ సంఘ నాయకులకు మొరపెట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందవలసిన పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేసి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వారి డిమాండ్ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సరైన భోజనం అందించాలని వారు డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్, రాజు కుమార్, శివ,ఎంఎస్ఎఫ్ విద్యార్థి సంఘ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞాపన మారం శ్రీనివాస్..



మిర్యాలగూడ డిసెంబర్ 2 (నిజం న్యూస్)

పార్లమెంటు సమావేశాలలో విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కీలక విజ్ఞాపనలుగౌరవనీయులైన కేంద్ర ప్రభుత్వానికి విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున మరం శ్రీనివాస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ప్రధాన విజ్ఞాపనలను వివరించారు. ఆయన సూచించిన ప్రధాన అంశాలు:1. సమగ్ర కులగణన: దేశవ్యాప్తంగా అన్ని కులాల నివాసితులను ఐక్యంగా కలిపే మార్గం సమగ్ర కులగణన అని అభిప్రాయపడ్డారు.2. చట్టసభలలో బీసీ రిజర్వేషన్లు: బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లను చట్టసభల్లో కట్టుదిట్టంగా అమలు చేయాలన్న డిమాండ్ చేశారు.

3. మహిళ రిజర్వేషన్లలో ఓబీసీ మహిళల సబ్ కోటా: మహిళలకు రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు ప్రత్యేక కోటా కల్పించాలని విజ్ఞప్తి చేశారు.4. విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు: విద్యారంగం, ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీలకు సముచిత రిజర్వేషన్లు అందుబాటులోకి రావాలి.5. ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు: కేంద్ర కేబినెట్లో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లను అమలు చేయాలి.6. బీసీ విద్యార్థులకు 100% ఫీజు రియింబర్స్‌మెంట్: బీసీ విద్యార్థులకు పూర్తిగా ఆర్థిక మద్దతు అందించేందుకు జాతీయ స్థాయి ఓబీసీ సబ్ ప్లాన్ రూపొందించాలి.7. అట్రాసిటీ కేసుల లేకుండా చట్టం అమలు: బీసీలపై అట్రాసిటీ కేసుల నియంత్రణకు కఠినమైన చట్టాలు అవసరమని పేర్కొన్నారు.విజ్ఞాపన మూలం:మారం శ్రీనివాస్,

రాష్ట్ర సహాయ కార్యదర్శి,విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం.

ఈ విజ్ఞాపనను కేంద్ర ప్రభుత్వం గమనించి తక్షణ చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## చౌటుప్పల్ సర్వీస్ రోడ్డు పక్కన నిర్మిస్తున్న కెనాల్ పనుల గురించి హైవే అథారిటీ అధికారులతో చర్చిస్తున్న మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



చౌటుప్పల్,డిసెంబర్ 2(నిజం చెపుతాం):

చౌటుప్పల్ పట్టణంలో సర్వీస్ రోడ్డు వెంబడి నిర్మిస్తున్న కెనాల్(కాలువ) పనులను స్థానిక మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

మున్సిపల్ కాంప్లెక్స్ దగ్గర నుండి గాంధీపార్క్ వరకు కలియదిరిగి డ్రైనేజీ సమస్య పరిష్కారానికి హైవే అథారిటీ భీమ్సెన్ చౌదరి, ప్రాజెక్ట్ మేనేజర్ సంజీవ,అథారిటీ మేనేజర్ గార్లతో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహా రెడ్డి,ఎమ్మార్వో హరికృష్ణ,ఇరిగేషన్ డిఈ రాజ వర్ధన్ రెడ్డి గారితో సమావేశం ఏర్పాటు చేసి వర్షాకాలంలో వచ్చినటువంటి వరద నీటి సమస్య పరిష్కారం దిశగా తగు సూచనలు తెలియజేశారు. తదనంతరం తంగడిపల్లి రోడ్డులో ఉన్నటువంటి నాగులకుంట సుందరీకరణ పనులను పర్యవేక్షించి ఇంజనీరింగ్ సెక్షన్ వారికి,ఇరిగేషన్ వారికి కల్వర్టు నిర్మాణం గురించి తగు సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పబ్బు రాజు,ఉబ్బు వెంకటయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేన రెడ్డి,టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్,కౌన్సిలర్ బండమీద మల్లేష్, మొగుధాల రమేష్, వీరమల్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గాలి కాలుష్య దినోత్సవం



ముఖ్య అతిధిగా పాల్గొన్న మండల వైద్యాధికారి డాక్టర్ తరుణ్

నాంపల్లి,డిసెంబర్ 2(నిజం చెపుతాం):నాంపల్లి మండల పరిధిలోని పెద్దాపురం స్కూల్ విద్యార్థులకి కాలుష్య నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు నాంపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ తరుణ్ వివరించారు.ఇందులో భాగంగా విద్యార్థులతో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు.అదే విధంగా మండలంలోని అన్ని పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ తరుణ్ పెద్దాపురంలోని అంగన్వాడీ కేంద్రాలని సందర్శించి,పర్యావరణ పరిరక్షణనే లక్ష్యంగా కిచెన్లను తనిఖీ చేసారు.ఈ నేపథ్యంలో ఆహారంలో ఎలాంటి కల్తీ జరగకుండా చూడాలని,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని,లేనిచో అంగన్వాడీ కేంద్రాలపై చర్యలు తీసుకోబదాతయని అన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ,ఎక నాథం, అంజలి,ఎంఎల్పిఎస్, కళ్యాణి,దువ్వ నవీన్,ప్రణయ్,సంతోష, ప్రశాంతి,తస్లీమా,హెల్త్ అసిస్టెంట్స్ శ్రీనివాస్,ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సత్య దేవా సహిత అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణ



నిష్ట నియమాలతో చేసే దీక్ష అయ్యప్ప దీక్ష

చౌటుప్పల్,డిసెంబర్ 2(నిజం చెపుతాం):

చౌటుప్పల్ మండల కేంద్రంలో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం అన్న ప్రసాద వితరణను గర్దాసు శ్రీను-వాణి దంపతుల 25వ పెళ్లి వార్షికోత్సవ సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.వారు దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితులతో ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ దాతలు మాట్లాడుతు చౌటుప్పల్ ప్రాంతంలో అయ్యప్ప దేవాలయం నిర్మించుకోవడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న పుణ్యఫలమన్నారు.అయ్యప్పలు ఎంతో నిష్టతో కష్టపడి దీక్ష చేసి కేరళ రాష్ట్రంలో ఉన్న కలియుగ ప్రత్యక్ష దైవం అయ్యప్పను మాల వేసుకున్న స్వాములు దర్శనం చేసుకోవడం వాళ్ళ జన్మను ధన్యం చేసుకుంటున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి,వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి మరియు గురు స్వాములు తూర్పాటి శంకర్,చింతల సాయిలు,దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,ఉప్పు ఆంజనేయులు,సుక్క సుదర్శన్,పెద్దగోని రమేష్ గౌడ్,తిరందాసు జగన్నాథం,బోరేం రాజశేఖర్ రెడ్డి,కుంటల శశికాంత్,చోళ్ళోజు పాండురంగ చారి,ఉష్కాగుల నాగరాజు,పల్సం రాజేష్, మాసంపెల్లి కృష్ణ, పాలమాకుల అశోక్,పాశం కృష్ణ,కోక్కు సైదులు,పస్తం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై తీన్మార్ మల్లన్నకు వినతి



మిర్యాలగూడ డిసెంబర్ 2 (నిజం న్యూస్) విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిసి విద్యుత్ శాఖలో ఉన్న ముఖ్యమైన సమస్యలను వివరించారు. ఆర్టిజన్ ఉద్యోగులు ఏపీ.ఎస్.ఈ.బి రూల్స్ ప్రకారం ఉద్యోగాలు పొందాల్సిన అవసరం ఉన్నప్పటికీ, విద్యుత్ శాఖలో ప్రస్తుతం రెండు రకాల రూల్స్ అమలవుతున్నాయని, ఇది ఉద్యోగుల సమస్యలను పెంచుతోందని స్పష్టీకరించారు. అన్ని ఉద్యోగాలను ఒకే రూల్స్ ప్రకారం అమలు చేయాలని మల్లన్న గారికి వినతి చేశారు.బిల్ కలెక్టర్లు, పిఏలు, మీటర్ రీడర్స్, ఎస్పీఎం కార్మికులు, లైన్ మెన్ కార్మికులు సహా విద్యుత్ సంస్థలో పని చేస్తున్న 6000 మంది కార్మికులను కూడా ఆర్టిజన్లుగా ప్రకటించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించి మరిన్ని విషయాలను చర్చించినట్టు శ్రీనివాస్ తెలిపారు.

## సీఎంను కలిసిన యువజన కాంగ్రెస్ నేత బల్ల యాదేశ్



రాజపేట,డిసెంబర్2(నిజంచెపుతాం)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యాదాద్రి భువనగిరి యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల యాదేశ్ నేత జూబ్లీహిల్స్ నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి. సీఎంను సన్మానించారు.రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి.ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి సంవత్సరము అవుతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా యాదేశ్ మాట్లాడుతూ...అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లో ఘనంగా టిఎస్ యుటిఎఫ్ మండల మహాసభ



మండల కమిటీ నూతన అధ్యక్షులుగా కంబాలపల్లి శ్రీను

ప్రధాన కార్యదర్శిగా సిద్ధగోని పరమేశం

చౌటుప్పల్,డిసెంబర్ 2(నిజం చెపుతాం):

టీఎస్ యుటిఎఫ్ చౌటుప్పల్ మండల మహాసభ చందన హైస్కూల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా టీఎస్ యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల యాదయ్య హాజరయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా కార్యదర్శి మమత ఎన్నికల అధికారిగా, జిల్లా కార్యదర్శి వెంకట రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ముకర్ల యాదయ్య ఉపాధ్యాయులను ఉద్దేశించి వృత్తినిబద్ధతతో, అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న నాలుగు డిఏ లను వెంటనే విడుదల చేయాలని, కేజీబీవీ,మోడల్ స్కూల్,గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించి, మధ్యాహ్న భోజన బిల్లులను విడుదల చేయాలని,317 జీవో సమస్యలను పరిష్కరించాలని, పిఆర్సి ని ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోరాటం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయుల సమస్యల కొరకు నిరంతరం పోరాడుతుందని కాబట్టి ఉపాధ్యాయులందరూ సంఘం పిలుపునిచ్చినప్పుడు పోరాటానికి సిద్ధంగా ఉండాలని సూచించారు.ఈ మండల మహాసభలో పాత కమిటీ రద్దయి నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కంబాలపల్లి శ్రీను,ప్రధాన కార్యదర్శిగా సిద్ధగోని పరమేశం, ఉపాధ్యక్షులుగా బి.సునంద మరియు పి.విజయ ప్రతాప్, కోశాధికారిగా ఖాజా షరీఫ్,ఎఫ్ డబ్ల్యు ఎఫ్ కన్వీనర్ గా జగన్,వాయిస్ ఆఫ్ తెలంగాణ కన్వీనర్ గా వి.నరేష్,జిల్లా మహా సభ ప్రతినిధులుగా వెంకట్ రెడ్డి,ఐ. వెంకటేశ్వర్లు, మట్టయ్య ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగన్ నాగభూషణం, ఐ.వెంకటేశ్వర్లు, శ్రీరాములు, మట్టయ్య,జి. వెంకటేశ్వర్లు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కట్టు కాలువ ద్వారా మోటకొండూరు చెరువులోకి చేరుకున్న గోదావరి జలాలు..



- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ధన్యవాదాలు తెలిపిన రైతులు

మోటకొండూరు: డిసెంబర్ 02(నిజం చెపుతాం)

జలయజ్ఞంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు నియోజకవర్గం శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సహకారంతో సోమవారం ఉదయం నుండి మోటకొండూరు చెరువులోకి కట్టు కాలువ ద్వారా గోదావరి జలాలు ప్రవహిస్తున్నాయి.రైతులు గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కట్టు కాలువ దగ్గర చేరుకొని గోదావరి జలాలను స్వాగతిస్తూ... కొబ్బరికాయలు కొట్టి పూలు,కుంకుమ పసుపులతో గంగమ్మ తల్లి వేడుకుంటూ గోదావరి జలాలకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రైతులు గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ...నీళ్లు రావడానికి రైతుల కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారికి గ్రామ ప్రజలు రైతులు నాయకులు మండల ప్రజలు అందరూ ధన్యావాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్సీ కవితకు పద్మశాలి చేనేత కార్మికుల సమస్యలను వివరించిన యువజన విభాగం జిల్లా అధ్యక్షులు దోర్నాల గజేందర్ నేతలి



డిసెంబర్2,( తెలంగాణ గళం):

టిఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కవితను కలిసిన పద్మశాలి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు దోర్నాల గజేందర్ నేత.ఈ సందర్భంగా చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్సీ కవితకు వివరించి చేనేత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత పద్మశాలీ రాజకీయ విభాగం అధ్యక్షుడు బొల్ల శివశంకర్,గంజి విజయ్ నేత,బండ్ల శ్రీకాంత్ యాదవ్,దోర్నాల నరేష్,చెక్కశివ,అవిరేను ప్రభాస్ రాజు నేత,తదితరులు, పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ డిసెంబర్ 2 (నిజం చెపుతాం)

మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామానికి చెందిన బొడిగె లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్య కారణాలవల్ల మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నాయకులు బొడిగె నరసింహ సొంత నిధుల నుండి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు చౌటుప్పల్ కు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాక



చౌటుప్పల్ డిసెంబర్ 2(నిజం చెపుతాం):

తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన–ప్రజా విజయోత్సవాలును నిర్వహించడం జరుగుతుంది.ఇందులో భాగంగా చేనేత మరియు జౌళి శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో నేడు చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఉన్న పద్మావతి ఫంక్షన్ హాల్ లో నందు ఉ.10.00 నుండి మ.12.00 వరకు తెలంగాణ ప్రభుత్వం చేనేత కార్మికులకు అమలు చేస్తున్న వివిధ పథకాలపై ప్రగతి నివేదిక మరియు అవగాహన సదస్సును నిర్వహించడం జరుగుతుంది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విచ్చేస్తున్నారు. కావున మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చౌటుప్పల్,సంస్థాన్ నారాయణ పురం మండలాల్లోని చేనేత కార్మికులు మరియు ప్రజా ప్రతినిధులు మరియు కాంగ్రెస్ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుంది



- విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాదించినప్పుడే,తల్లిదండ్రుల కల సాకారం అయ్యేది

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబరు 02(నిజం చెపుతాం)

విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని భువనగిరి ఎమ్మెల్యే కంభం అన్నారు.భువనగిరి పట్టణ కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్ ను ఆర్డీవోతో కలసి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కూర్చొని ఆయన మాట్లాడుతూ...విద్య ఆవశ్యకతను వివరించారు.మీరు అందరూ మంచి విద్యను నేర్చుకొని మీ తల్లి తండ్రులు గర్వపడే విధంగా అభివృద్ధి చెందాలని కోరారు.హాస్టల్ లో టాయిలెట్స్ ను వంట గదిలో ఉన్న నిత్యవసర సరుకులను సందర్శించారు.భోజనం ఎలా ఉందని విధ్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విధార్థులు స్పందిస్తూ..చాలా బాగుందని తెలిపారు.విద్యార్థులు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా నాకు చెప్పాలని అన్నారు గ్రంథాలయ చైర్మన్ ఏండి.అవైస్ చిస్తీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ప్రమోద కుమార్, ప్రభుత్వ అధికారులు తదిరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో ఉన్నటువంటి చేనేత పథకాలను యధావిధిగా అమలు చేయాలి



పద్మశాలి యువజన నాయకులు సింగం కృష్ణ

సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్2,(నిజంచెపుతాం):గత ప్రభుత్వం అమలు చేసిన దారం సబ్సిడీ,త్రిపుడు ఫండ్,పథకాలు అమలు చేశాయి.గత ప్రభుత్వం చేసిన విధంగా కాకుండా నేరుగా జియో టాక్ ఉన్న ప్రతి చేనేత కార్మికుడు ఖాతాలో,దారం సబ్సిడీ, పడేవిధంగా అమలు చేయాలి.మధ్య దళారీలు లేకుండా దారం సబ్సిడీని జిఓ టాక్ ఉన్న ప్రతి చేనేత కార్మికుడి ఖాతాలో వేయాలి.అదేవిధంగా గత ప్రభుత్వ అమలు చేసిన త్రిపుడు ఫండ్,పథకం ప్రతి చేనేత కార్మికుడు నెలనెలా తన సంపాదనలో 8,ఎనిమిది శాతం,తమ ఖాతాలో జమ చేస్తే గవర్నమెంట్ నుంచి16 పదహారు శాతం ఇచ్చేవారు.అలా కాకుండా చేనేత కార్మికుడు కట్టకుండానే గవర్నమెంట్ తమ ఖాతాలో 16పదహారు శాతం జమ చేయాలి. ఎందుకంటే ప్రతి నెల చేనేత కార్మికుడు జమ చేయలేక పోతున్నాడు.కావున ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ఏ స్కీము అయినా చేనేత కార్మికునికి నేరుగా చేనేత కార్మికుని ఖాతాలో వేయాలి.దీనికి మధ్యలో ఏ దళారీ లేకుండా చూడాలి.ఎందుకంటే దళారీల వల్ల చేనేత కార్మికునికి ప్రభుత్వం ఇచ్చే పథకం పూర్తిగా అందడం లేదు.కావున దయచేసి ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ఏ స్కీమ్ అమలు చేసిన జీఓ టాకు ఉన్న ప్రతి చేనేత కార్మికుడి ఖాతాలో జమ చేయవలసిందిగా విన్నపం.అదే విధంగా ప్రభుత్వం ప్రకటించిన విధంగా చేనేత కార్మికుల రుణాలను త్వరగా మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## భూమండ్ల ఐలయ్య పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుల యెల్లంల సంజీవరెడ్డి

మోటకొండూరు: డిసెంబర్ 02(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు భూమండ్ల ఐలయ్య గారి తల్లి గారు ఇటీవల మరణించారు. వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి అనంతరం ఐలయ్య గారిని పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మోటకొండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన కల్లూరి రామచంద్ర రెడ్డి

రాజాపేట,డిసెంబర్3 (నిజంచెపుతాం) మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన రేకులపల్లి నర్సిరెడ్డి అనారోగ్యానికి గురై ఇంట్లో కదలలేని స్థితిలో ఉన్న విషయాన్ని తెలుసుకొని రాజపేట మండలం బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి కి తెలుపగా తక్షణం స్పందించి. వైద్య ఖర్చుల నిమిత్తం బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో సోమవారం వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్,మండల మహిళా అధ్యక్షురాలుఎడ్ల బాలలక్ష్మి, మండల పార్టీ సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్,గ్రామశాఖ అధ్యక్షులు బంగార్ రెడ్డి,మాజీ సర్పంచ్ రేకులపల్లి మహిపాల్ రెడ్డి,కలకుంట్ల వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లో ది ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించాలి



చౌటుప్పల్,డిసెంబర్ 2(నిజం చెపుతాం):

చౌటుప్పల్ డివిజన్ కేంద్రంలో అందరికీ ఉపయోగకరంగా ఉండే విధంగా ది ప్రెస్ క్లబ్ భవనం నిర్మాణం కోసం 5 గుంటలు (605 గజాలు) ప్రభుత్వ స్థలమును కేటాయించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు, ది చౌటుప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దోనూరు రాంరెడ్డి కోరారు.చౌటుప్పల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ది ప్రెస్ క్లబ్ సమావేశంకు రాంరెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ..ది చౌటుప్పల్ ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ నెంబర్ 506/2021 సంవత్సరంలో ఏర్పడి రిజిస్ట్రేషన్ పొందినదని తెలియజేశారు. ఆనాటి నుండి విలేకరులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై పోరాడుతూనే ఉన్నామని తెలియజేశారు.ప్రస్తుతం హెల్త్ కార్డులు ఒక నిమ్స్ ఆస్పత్రిలో తప్ప మరెక్కడ పనిచేయడం లేదన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిరంతరం పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని,హెల్త్ కార్డులు అన్ని ఆస్పత్రుల్లో పనిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులకు గౌరవ వేతనం,పింఛన్ సౌకర్యం కల్పించాలని, జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇచ్చి,ఫ్రీ బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని, జర్నలిస్టుల వాహనాలకు టోల్ ప్లాజా ల వద్ద టోల్ మినహాయింపు ఇవ్వాలని యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు,ది ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దోనూరు రాంరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ది ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు ఎర్రసాని సతీష్ యాదవ్,ప్రెస్ క్లబ్ నాయకులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దోనూరు జగన్ రెడ్డి, ఊదరి శ్యామ్, ఊదరి శంకర్, కూచిమల్ల భగవంత్, లింగానాయక్, బొమ్మ మల్లేష్, పల్లపు కృష్ణ,ఊదరి స్వామినాథం, ఆరుట్ల లింగస్వామి, కొండమడుగు శ్రావణ్ కుమార్,అంజద్ అలీ,సుర్వి కిరణ్, తోనేశ్వర్,అరిగే శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## విద్యానగర్ అంగన్వాడి సెంటర్లో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసిన. అంగన్వాడి సూపర్వైజర్ రాజ్యలక్ష్మి



నేరేడుచర్ల డిసెంబర్ 2 (నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ని విద్యానగర్ ప్రేమర హైస్కూల్లో ఉన్న అంగన్వాడి సెంటర్ 2లో అంగన్వాడి విద్యార్థులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు అంగన్వాడి సూపర్వైజర్ రాజ్యలక్ష్మి అంగన్వాడి సెంటర్ విద్యార్థులకుదుస్తులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో రెండో వార్డ్ కౌన్సిలర్ రణపంగ నాగయ్య ప్రైమరీహైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు అంగన్వాడి టీచర్ ఉపేంద్ర ఆయా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు బాలింతలు ,తల్లులు ,తదితరులు పాల్గొన్నారు

## శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు...



భక్తి శద్ధలతో పోలి పాడ్యమి.

ప్రత్యేక పూజలు చేసిన ఆలయ పూజారి శివప్రసాద్ శర్మ.

నేరేడుచర్ల డిసెంబర్ 2 (నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల, కార్తీకమాసం చివరి రోజు అమావాస్య మరుసటి సోమవారం రోజున జరుపుకునే పోలి పాడ్యమి వేడుకులను సోమవారం నేరేడుచర్ల -పట్టణం, మండలంలోని దేవాలయాల్లో భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మహిళలు వేకువజామునే పుణ్యస్నానాలు చేసి నదులలో, చెరువులు, కాలువల్లో అరటి దొప్పలలో వత్తులు వెలింగి దీపాలను వదిలారు. అనంతరం పోలి కథను చదువుకొన్నారు. బ్రాహ్మణులకు దీప, బియ్యం ధానం చేశారు. స్థానిక అన్నపూర్ణ విశ్వేశర ఆలయంలో ఆలయ పూజరి ఉగ్రదండి శివప్రసాద్ శర్మ. సోమప్ప ఆలయంలో ఇరువంటి శ్రీనివాస శాస్త్రీల ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ఆలయ కమిటీ ఏర్పాటు చేశారు

## ఓపెన్ ఐస్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం :



హుజూర్ నగర్ డిసెంబర్ 2 నిజం చెపుతాం

రాష్ట్రంలో చలి తీవ్రత విపరీతంగా పెరిగిన నేపథ్యంలో హుజూర్ నగర్ పట్టణంలోని వివిధ ప్రాంతాలలో గుడిసెలలో నివాసం ఉంటున్న నిరుపేదలకు దుప్పట్లను ఓపెన్ ఐస్ సొసైటీ ఆధ్వర్యంలో సభ్యులు పంపిణీ చేశారు .

శ్రీ లక్ష్మి థియేటర్ పరిసర ప్రాంతాలలో తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకుని ఉంటున్న వారికి మరియు ఆంజనేయ స్వామి గుడి దగ్గర కాలువ పక్కన గుడిసెలలో నివాసం ఉంటున్న మొత్తం 50 కుటుంబాలకు 10,000 రూపాయల విలువైన దుప్పట్లని పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సులువ చంద్రశేఖర్, పిల్లి శివశంకర్ , రామిశెట్టి శ్రీనివాస్, వల్లపు దాసు కృష్ణ, కలాం. సంపత్ కుమార్ దగ్గుబాటి రమేష్ పట్టేటి శ్రీకాంతచింతకాయల రాంబాబు ఏషాల రవి తదితరులు పాల్గొన్నారు

## ఎస్టి బాలుర విద్యార్థులకు రగ్గులు బ్రాంకు షీట్లుపంపిణీ చేసిన తాసిల్దార్ సైదులు గౌడ్



నేరేడుచర్ల డిసెంబర్ 2 (నిజం చెపు తాం న్యూస్):

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని విద్యానగర్లో ఎస్సీ హాస్టల్ నందు చలికాలం కావడంతో విద్యార్థులకు చలివేస్తుందని నేరేడుచర్ల తాసిల్దార్ సైదులు గౌడ్ విద్యార్థులకు రగ్గులు దుప్పట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్టి హాస్టల్ వార్డెన్ చందు నాయక్ ఎస్టి హాస్టల్స్ సిబ్బంది కొమ్ము సైదులు బలరాం అజయ్ పద్మ సైదులు గోపి నాగరాజు సతీష్ విద్యార్థులు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ నియోజకవర్గంలో 100 కోట్లతో రోడ్ల అభివృద్ధి



కోదాడ నియోజకవర్గంలో 100 కోట్లతో రోడ్ల అభివృద్ధి-

25 కోట్లతో మోతె డబల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన-

డబల్ రోడ్డు తో పాటు ఇంటర్నల్ సిమెంటు రోడ్ల నిర్మాణం చేపడుతాం-

కోదాడ ప్రాంత సర్వతో ముఖాభివృద్ధి మా లక్ష్యం-

కోదాడ, డిసెంబర్ 02 ( నిజం చెపుతాం)

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం లో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో మన ప్రియతమ నాయకులు, భారీ నీటి పారుదల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు అయిన శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి, కోదాడ నియోజకవర్గ అభివృద్ధి కోసం కొన్ని వందల కోట్ల బడ్జెట్ ప్రకటించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ, కోదాడ పట్టణానికి 100 పడకల ఆసుపత్రి హాస్పిటల్ లో ప్రజలు సౌకర్యార్థం సిటీ స్కాన్ ఏర్పాటు, రైతుల కొరకు కొన్ని లిఫ్టులు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. కోదాడ నియోజకవర్గం లోని అన్ని ప్రాంతాలు పారుదలై మంచి పంటలు పండే విధంగా చర్యలు తీసుకుంటాం, 40 కోట్లతో రెడ్డి కుంటకు లిఫ్ట్ మంజూరు చేసాం, సాగునీటికి తాగునీటికి విద్య కొరకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం, సామాన్యులకు అనుకూలంగా వసతులు కల్పిస్తున్నాం, గడచిన సంవత్సరం పాలనలో పది సంవత్సరాలు చేయని అభివృద్ధి చేసి చూపించాం, కాళేశ్వరం ద్వారా నీటి చుక్క రాకపోయినా ఈ వానాకాలం రాష్ట్రంలో 66.7,ఎకరాలలో 45 లక్షల మంది రైతులు 1503 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించామని దేశంలో మరెక్కడ ఇంత పంట రాలేదని మంత్రి తెలిపారు. సన్నాలకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని, సుమారు 40000 కోట్ల రూపాయలు ఈసారి వరి ధాన్యం పంట వల్ల రైతుల ఖాతాలో జమచేస్తున్నామని, మంచిగా పాలన అందిస్తూ అందరి ఆశీస్సులు పొందుతున్నామని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలుపరుస్తున్నామని మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్లు వరకు విద్యుత్తు ఉచితంగా అందిస్తున్నామని రైతు భరోసా సంక్రాంతి పండుగ తర్వాత రైతు ఖాతాలో జమ చేస్తాము అని వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థుల కొరకు మెస్ ఛార్జీలు డైట్ చార్జీలు పెంచామని విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ఈ కార్యక్రమంలో కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మరియు జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్, మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో వేణుమాధవ్, ఏసిపి నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఇ ఇ సీతారామయ్య, మోతే తాసిల్దార్ ఎస్ సంఘమిత్ర, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, అభిమానులు సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాలల ఆత్మగౌరవ విజయోత్సవ సభ



దగ్గు పాటి బాబురావు

హుజూర్ నగర్ డిసెంబర్ 2 నిజం చెపుతాం

మాలల సింహ గర్జన సభ విజయవంతము చేసినందుకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలుగడ్డము వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో హైదరాబాదులో పరేడ్ గ్రౌండ్ మాలలతో జన సముద్రమైందిహుజూర్ నగర్ లోని టౌన్ హాల్ లో నియోజకవర్గ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ దగ్గుపాటి బాబురావు అధ్యక్షతన విజయోత్సవ సభను ఏర్పాటు చేసి మాలల సింహ గర్జన సభను విజయవంతం చేసినందుకు పేరుపేరునా అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం లోని ప్రతి మండలం లోని ప్రతి గ్రామం నుంచి వేలాదిగా తరలివచ్చిన ప్రతి మాల జాతి బిడ్డ తమ ఆత్మగౌరవం కోసం కదిలి వచ్చి హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ నీలి జన సముద్రంగా మారింది అని ఈ దెబ్బతో మాలలను చిన్నచూపు చూసిన వారికి మాలల సత్తా చూపి నందుకు కృతజ్ఞతలు తెలిపి ఇదేవిధంగా మాలలు ఐక్యతతో తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు. మాలలు మౌనంగా ఉన్నాము అంటే అది మా మంచితనం అంబేద్కర్ మాకు చెప్పిన సూత్రం అంతే గాని చేతకాక కాదు అని ఈ సభ ద్వారా ప్రతి ఒక్కరికి అర్థం అయి ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర,జిల్లా నాయకులు, ఇట్టి మల్ల బెంజిమెన్,కోలపూడి దయాకర్, జిల్లా కో కన్వీనర్ గొట్టుముక్కల రాములు, దాసరి పున్నయ్య,బొల్లెద్దు అరుణ్,పెద్ద మాలలు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపుల నిర్వాహకులపై కేసు నమోదు

చౌటుప్పల్ డిసెంబర్ 2(నిజం చెపుతాం):

మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఒక్క బెల్ట్ కూడా నిర్వహించ వద్దని,తద్వార మహిళలు, పిల్లలు,తల్లిదండ్రులు వారి జీవితాల్లో ఆనందం వెల్లి విరుస్తుందన్న నినాదంతో నియోజకవర్గంలో గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారందరికీ బెల్ట్ షాపులు నిర్వహించవద్దని అటు స్థానిక పోలీసులు మరియు ఆప్కారి శాఖ సిబ్బంది ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల అనుసారం హెచ్చరికలు జారీ చేసినా కూడా చౌటుప్పల్ మండలంలోని గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తూ పట్టుబడుచున్నారు. సోమవారం చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పంతంగి గ్రామానికి చెందిన బోయ దానయ్య బెల్ట్ షాపు నిర్వహిస్తుండగా విశ్వాసం ఏ సమాచారం ప్రకారం అతని ఇంట్లో సోదాలు నిర్వహించగా 14 బీర్ సీసాలు మరియు 6 క్వార్టర్ సీసాలు స్వాధీన పరుచుకొని నిర్వహకునిపై కేసు నమోదు చేశారు. అంతేకాకుండా ఆరెగూడెం గ్రామంలో సత్తయ్య కిరాణం షాపులో సోదాలు నిర్వహించగా 30 క్వార్టర్ సీసాలు మరియు (10) 90 ఎం.ఎల్ సీసాలను స్వాధీనం చేసుకొని అతనిపై కూడా కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా సిఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించ వద్దని నిర్వహకులను హెచ్చరించారు.

## సమాజంలో ఓరుగంటి చేసిన సేవలు మరువలేనివి.

- కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చిన ఎమ్మెల్యే
- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు
- తుంగతుర్తి డిసెంబర్ 2 నిజం చెపుతాం



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రం లో తెలంగాణ ఉద్యమకారుడు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఓరుగంటి సత్యనారాయణ గత కొంత కాలంగా అనారోగ్యానికి గురై ఆదివారం ఉదయం మృతి చెందాడు దీనితో మరణించిన విషయం తెలిసి సోమవారం తుంగతుర్తిలో వారి వారి స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి వారి కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించిన

తుంగతుర్తి శాసనసభ్యులుమందుల సామేలు మాట్లాడుతూ మన రాష్ట్ర సాధనలో నా వెంట అనునిత్యం నడుస్తూ నన్ను కూడా ముందుకు నడిపించిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. రిటేడ్ ఉద్యోగిగా ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. ఉద్యమకారుడిగా తెలంగాణ రాష్ట్ర సాధనలో నా వెంట ఉండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో పాలుపంచుకున్నట్లు గుర్తు చేశారు. పదవులు ముఖ్యం కాదని పార్టీ శ్రేయస్సు కొరకు గుర్తింపు కోసం తహతపడే నిజాయితీగల ఒక ఆర్యవైశ్య ముద్దుబిడ్డ ఓరుగంటి సత్యనారాయణ కొనియాడారు. ఆయన లేని లోటు పార్టీకి తీరనిలోటు అని అభివర్ణించారు. నిజాయితీ నిబద్ధతగల వ్యక్తిత్వం ఓరిగంటి సత్యనారాయణ అని అన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిటీ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు నిర్మలప్రగడ అనురాధ కిషన్ రావు, దాయం ఝాన్సీ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండ గాని రాములు గౌడ్ సిపిఎం పార్టీ మహిళ రాష్ట్ర కోఆర్డినేటర్ తాటి విజయమ్మ, సిపిఎం పార్టీ నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు చింతకుంట్ల వెంకన్న పట్టణ అధ్యక్షులు రాంబాబు యాదవ్ గంగరాజు యాదవ్ రిటైర్డ్ ఉద్యోగులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు...

## అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయులకు సముచిత గౌరవం



పెన్ పహాడ్ డిసెంబర్ 2 నిజం చెప్పుతాం

అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయులకు సముచిత గౌరవం దక్కుతుందని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ పేర్కొన్నారు

విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారికి సరైన గైడన్స్ ఇచ్చి, ప్రోత్సహిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యతలను ఉపాధ్యాయులు మాత్రమే తీసుకుంటారని మన అమ్మ హాస్పిటల్ అధినేత డాక్టర్ దాచేపల్లి సుదీర్ కుమార్ కొనియాడారు. యుపిఎస్ పాఠశాల పొట్లపహాడ్ ప్రధానోపాధ్యాయులు పశ్య రేణుకా దేవి ఉద్యోగ విరమణ సన్మాన సభను పి ఆర్ టి యు టి ఎస్ పెనపహాడ్ మండల శాఖ ఆధ్వర్యంలో సూర్యాపేట లో ఆదివారం సంఘం మండల అధ్యక్షులు సంధ్యాల వినోద్ అధ్యక్షతన నిర్వహించారు.. పశ్య రేణుకా దేవి - రామచంద్రారెడ్డి దంపతులను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.. ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు తంగల జితేందర్ రెడ్డి , మండల విద్యాధికారి నకరికంటే రవి, మండల నోడల్ అధికారి ధరావత్ వస్రామ్ నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొచ్చర్ల ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శినల్ల శ్రీనివాసులు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నెమ్మని వెంకటేశ్వర్లు, మామిడి వెంకటయ్య ఎరగాని లింగయ్య, మహమ్మద్ జమాల్ షరీఫ్, కొ నుగంటి గవాస్కర్ రెడ్డి, చౌగాని వెంకయ్య,గోదేశీ దయాకర్,రాష్ట్ర,జిల్లా బాద్యులు రాచూరి కృష్ణయ్య, బొమ్మిడి కృష్ణయ్య,అల్లాడి సత్యనారాయణ,సంద సైదిరెడ్డి, ఎడవెల్లి శ్రీధర్ రెడ్డి,దార నాగార్జున, వీరబోయిన నాగయ్య, , పిన్నని నవీన్ కుమార్,మన్నె రామిరెడ్డి,గొల్లపూడి శ్రీకాంత్ మహిళా ఉపాధ్యాయులు శైలజ, వాణి,మహేశ్వరీ, స్నేహలత, రేణుక, నిర్మల తదితరులు పాల్గొన్నారు...

## వృద్ధ ఆశ్రమంలో సేవా కార్యక్రమాలు జనయేత్రి ఫౌండేషన్ సభ్యురాలు మానస ఉదారత

మిర్యాలగూడ డిసెంబర్ 2 (నిజం న్యూస్)

నల్గొండ: జనయేత్రి ఫౌండేషన్ సభ్యురాలు మానస గారు ఈరోజు అవంతిపురంలోని వృద్ధ ఆశ్రమంలో వృద్ధుల కోసం 15 లీటర్ల ఆవు పాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తాజ్ బాబా మాట్లాడుతూ, “పాల వ్యాపారులు ఎక్కువగా పాలు లో నీళ్లు కలిపి లాభం పొందాలని చూస్తారు. కానీ మానస తన ఉదార హృదయంతో వృద్ధులు, నిరాశ్రయుల కోసం అండగా నిలవడం అభినందనీయం” అని తెలిపారు.

మానస మాట్లాడుతూ, “జనయేత్రి ఫౌండేషన్ ద్వారా వృద్ధులకు, నిర్భాగ్యులకు సేవ చేయడం గర్వకారణం. ఈ విధమైన కార్యక్రమాల్లో కొనసాగుతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను,” అని చెప్పారు.

ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తాజ్ బాబా, జరీనా మేడం, మానస మేడం పాల్గొని ఫౌండేషన్ తరపున తమ అభినందనలు తెలియజేశారు.

మానస గారి సేవా కార్యక్రమం వృద్ధులకు నూతన ఆశలు అందించింది. జనయేత్రి ఫౌండేషన్ సభ్యుల దాతృత్వం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## మూసేసిన పరిశ్రమను తెరిపించాలని కార్మికుల కలక్టరేట్ ధర్నా



ఇంటర్ స్నాక్ క్యాష్యు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

ముడిసరుకు కొరత అబద్ధం - కార్మికులు

కాకినాడ, డిసెంబర్ 2 (నిజం ప్రతినిధి): చిన్నంపేట ఇంటర్ స్నాక్ క్యాష్యు ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించాలని, అనుమతులు లేకుండా మూసివేతకు పాల్పడిన యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వమే పరిశ్రమను స్వాధీనం చేసుకుని నడపాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ వద్ద కార్మికుల ధర్నా నిర్వహించారు. అనంతరం డిఎల్పి వాసుదేవరావు గారికి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్, వర్కింగ్ కమిటీ మెంబర్ రొంగల ఈశ్వరరావు, పరిశ్రమ నాయకులు అనిశెట్టి వీరబాబు మాట్లాడుతూ,410 మంది పనిచేసే పరిశ్రమను ప్రభుత్వ అనుమతులు లేకుండా చట్టవ్యతిరేక మూసివేతకు పాల్పడుతుంటే జిల్లా అధికారి యంత్రాంగం చూస్తూ ఎలా ఉరుకుంటున్నారని ప్రశ్నించారు. మెట్ట ప్రాంతంలోని కేరళ, ఆంధ్ర యాజమాన్యాలలోని జీడిపిక్కల పరిశ్రమలు 95 శాతం నడుస్తున్నప్పుడు, ముడి సరుకు లేదనే అబద్ధపు కారణంతో ఇంటర్ స్నాక్ క్యాష్యు పరిశ్రమను మూసివేయడం తగదన్నారు. కె.చక్రధర్, జయ, చంటి, సత్య, భాగ్యలక్ష్మి, గోవింద్, ధర్మజి, శివాలక్ష్మి, గోడగాల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్ కు 308 అర్జీలు..



కాకినాడ, డిసెంబర్ 2 (నిజం ప్రతినిధి)

ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో(పీజీఆర్ఎస్) అందిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్ణీత గడువులోగా పరిష్కారించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా.. జెడ్పీ సీఈవో వీవీవీఎస్.లక్ష్మణ రావుబీ సీపీవో పీ.త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు, కేఎస్ఈజెడ్ ఎస్డీసీ రామలక్ష్మి ఇతర అధికారులతో కలిసి హాజరై, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం-308 అర్జీలు అందాయి. శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.


## 5 న ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పోలింగ్ సమర్ధవంతంగా, ప్రశాంతంగా నిర్వహించాలి - ఏ ఆర్ ఓ జి. వెంకట్రావు



కాకినాడ, డిసెంబర్ 2 (నిజం ప్రతినిధి):

ఈ నెల 5న జిల్లాలో జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సమర్ధవంతంగా నిర్వహించాలని తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఏఆర్వో, డీఆర్వో జె.వెంకటరావు అధికారులను ఆదేశించారు. తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సోమవారం కాకినాడ కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ మందిరంలో పోలింగ్ అధికారులు, సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఏఆర్వో జె.వెంకటరావు హాజరై..పోలింగ్ ప్రక్రియపై పీవో, ఏపీవో, ఓపీవో, మైక్రో అబ్జర్వర్ల, సెక్టార్ అధికారులకు అవగాహన కల్పించారు. శాసనమండలి (ఎమ్మెల్సీ) ఎన్నికలకు సంబంధించి తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయులు నియోజకవర్గం ఎన్నికలు -2024 పోలింగ్ కేంద్రాల్లో విధులు- పోలింగ్ ప్రక్రియ పోలింగ్ మెటీరియల్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్, పీవో డైరీ, మైక్రో అబ్జర్వర్ల విధులు, పోలింగ్ కేంద్రాలు, ఫర్నిచర్, విద్యుత్, పోలింగ్ రోజున అనుసరించాల్సిన విధానం వంటి అంశాలను ఏఆర్వో జె.వెంకటరావు పోలింగ్ సిబ్బందితో చర్చించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం ఉప తహసీల్దార్ ఎం.జగన్నాథం ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రితో అనంత ఎంపీ అంబిక భేటీ



నిజం చొప్పుతం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర డిసెంబర్ 2

అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఢిల్లీలో కేంద్ర నైపుణ అభివృద్ధి (స్కిల్ డెవలప్మెంట్ ) మంత్రి జయంత్ చౌదరిని కలిసి జిల్లాలో నైపుణ అభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేయాలని,అనేక మంది నిరుద్యోగులకు ఈ నైపుణ అభివృద్ధి సంస్థల ద్వారా ఉపాధి కల్పించాలని, జిల్లాలో సూర్యరశ్మిని ఉపయోగించుకొని స్వచ్ఛమైన ఇంధన పర్యావరణ వ్యవస్థ ద్వారా విద్యుత్ ఉపయోగించుకోవాలని వాటికి కావాల్సినటువంటివి నైపుణ్య శిక్షణ సంస్థలు ఏర్పాటు చేయాలని మంత్రి కోరారు.దీనికి మంత్రివర్యులు సానుకూలంగా స్పందిస్తూ ఆంధ్ర ప్రదేశ్ లో శిక్షణ అభివృద్ధి ద్వారా నిరుద్యోగులకు ఎక్కువ శాతం అవకాశాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## కాకినాడ జిల్లా కేంద్రంలో.. ప్రయాణీకుల అవస్థలు గుర్తించాలి.. బస్ షెల్టర్లు నిర్మించాలి




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) డిసెంబర్ 2 :-...

కాకినాడ నగరంలో బస్ షెల్టర్ల కొరత ఏర్పడిందని ప్రయాణీకులు తీవ్ర అవస్థలు చెందుతున్నా రని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. సోమవారం నాడు నగరంలోని బస్ షెల్టర్లు అవసరం వున్న ప్రదేశా లను పరిశీలించారు. పద్మప్రియ జంక్షన్ నూకాలమ్మ గుడి జంక్షన్ రామారావు పేట జెడ్ పి సెంటర్ అమర వీరుల స్థూపంజంక్షన్ జంక్షన్ కోటిపల్లి బస్ స్టాండ్ అన్నమ్మఘాటీ సినిమారోడ్ మున్సిపల్ ఆఫీస్ జంక్షన్ ప్రాంతా ల్లో నెలకొన్న షెల్టర్ల కొరత అసౌకర్యాలు గుర్తించారు. వివేకా నంద పార్కు వద్ద వున్న స్మార్ట్ సిటీ ఏసీ బస్ షెల్టర్ వర్షాల సమ యంలో నిలువ నీడ లేకుండా రాత్రి వేళల్లో లైటింగ్ సదుపాయం లేకుండా బయట కూర్చునేందుకు సిమెం ట్ బల్లలు లేవన్నారు. గ్లాస్ డోర్స్ వలన ఎటువంటి ఉపయోగం లేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి షెల్టర్ వద్ద సౌకర్యాల నిర్వహణ లేదన్నారు. పద్మప్రియ సెంటర్ కోటిపల్లి బస్ స్టాండ్ జెడ్ పి అమర వీరులస్థూపం అన్నమ్మ ఘాటీ జంక్షన్లలో రోడ్ల మీద బస్ ప్రయాణీకు లు స్టాండింగ్ పనిష్మెంట్ గా వేచివుండాల్సిన అవస్థలు ఇబ్బందికరం గా వున్నాయన్నారు. మున్సిపల్ కార్పోరేషన్ రెవిన్యూ ఆర్ అండ్ బి ట్రాఫిక్ పోలీస్ రవాణా శాఖ ఆర్ టి సి శాఖల సమన్వయంతో అధికారులు చర్చలు నిర్వహిస్తే నగరంలో బస్ ప్రయాణీకుల ఇక్కట్లు తొలగుతాయ న్నారు. నగరంలో ట్రాఫిక్ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేయాల్సిన అవసరం వుందన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బస్ షెల్టర్లు నిర్మించే ప్రణాళిక చేపట్టాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు కోరారు. (బస్ షెల్టర్లు అవసరం వున్న ప్రాంతాలు ..ఫోటో) పద్మప్రియ.. అన్నమ్మ ఘాటీ.. రామారావు పేట.. కోటిపల్లి బస్ స్టాండ్.. జెడ్ పి అమర వీరుల స్తూపం జంక్షన్..

## విశ్వహిందూ పరిషత్ రామారావుపేట,సూర్యారావు పేట ప్రఖండలో భగవద్గీత కంఠస్థ పోటీలు.....



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) డిసెంబర్ 2 :-...

విశ్వహిందూ పరిషత్ రామారావు పేట సూర్యారావు పేట ప్రఖండ అధ్వర్యంలో స్థానిక గాంధీనగర్ మున్సిపల్ స్కూల్ లో భగవద్గీత 11 వ అధ్యాయం విశ్వ రూప సందర్శన యోగం పై కంఠస్థ పోటీలు నేడు విజయవంతంగా జరిగాయి అని రామారావు పేట సూర్యారావు పేట ప్రఖండ ఇన్చార్జి లు శ్రీకృష్ణ వాణి,ఉదయ భానోజి రావు లు అన్నారు.వివిధ పాఠశాలల నుండి సుమారు 130 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారని అన్నారు.విజేతలకు మె మెంటో లు ప్రశంసాపత్రం లు అంద జేసామన్నారు.వి. హెచ్.పి.జిల్లా అధ్యక్షులు రాజమహంతి రవిశంకర్ పట్నాయక్ మాట్లాడుతూ వి. హెచ్.పి అధ్వర్యంలో ప్రతిఏటా ఈ పోటీలు ప్రఖండ మరియు జిల్లాస్థాయిలో నిర్వహించి విజేతలను రాష్ట్ర స్థాయి పోటీలకు కి ఎంపిక చేస్తున్నామన్నారు. జగన్నాధపురం ప్రఖండ సామా పబ్లిక్ స్కూల్ లో డిసెంబర్ 8వ తేదీన జరుగుతుంది శ్రీరామకృష్ణా పబ్లిక్ స్కూల్ లో జిల్లాస్థాయి పోటీలుడిసెంబర్ 15 న జరుగుతుందని భానోజీరావు అన్నారు. .పట్నాయక్ మాట్లాడుతూ జనవరి 5 న విజయవాడలో హైందవ శంఖారావం సభకు హిందువులు అందరూ మద్దతు పలకాలని పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా అధికసంఖ్యలో హిందూ సభ్యుల సుమారు ఒక కోటి పేర్లు రిజిస్ట్రేషన్ జరుగుతాయన్నారు.దీనికి హిందూ బంధువు లందరూ మద్దతు పలకాలని అన్నారు.కరపత్రాలు మీద క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయించి అందరిచే మద్దతుగా రిజిస్ట్రేషన్ లు చేయించారు. భగవద్గీత ద్వారా వ్యక్తిత్వ వికాసం పెంచుకోవచ్చు అని పట్నాయక్ 10వతరగతి విభాగం లో వి.ప్రశంస వర్మ,ఎస్.తేజస్విని, డి. హెచ్ ఎస్ ఎన్ రిత్విక్, మహిళా విభాగం లో జీ శ్రావణి,బి.లక్ష్మి ప్రసన్న,కే.సుమ,,ప్రధమ ద్వితీయ తృతీయ స్థానాలు పొందారు.పురుషుల విభాగం లో ఎం.వి.వి.భాను శంకర్ జిల్లాస్థాయి కి ఎంపిక చేయబడ్డారు .

## నాణ్యతగా ఉపాధి హామీ పథకం

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) డిసెంబర్ 2 :-



...నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్న పంచాయతీలకు జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు ఆసరాగా నిలుస్తున్నాయని ఆయా నిధులతో చేపట్టే పనులు నాణ్యతగా జరగడానికి ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గ్రామాలలో ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టే పనులు నాణ్యతగా ఉండేందుకు విజిలెన్స్ తో పాటు అంబుడ్స్ మెన్, క్వాలిటీ కంట్రోల్ వంటి విభాగాలతో అజమాయషీ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. వివిధ పథకాలతో గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులలో అవినీతి, అవకతవకలకు చెక్ పెట్టేందుకు ఇటువంటి చర్యలు అవసరం అన్నారు. ఆర్థిక సంఘం నిధులు, పంచాయతీరాజ్ సంస్థలు చేపట్టే పనులన్నిటికీ జవాబిదారుతనం పెంచేందుకు ఆయా వ్యవస్థలను వినియోగించాలని అడబాల కోరారు.

## డిసెంబర్ 8 న సంఘం శరణం గచ్చామి నాటక ప్రదర్శన



కరపత్రం ఆవిష్కరించిన మంత్రి సుభాష్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం),డిసెంబర్ 2 :

నిజం న్యూస్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో డిసెంబర్ 8 న ప్రదర్శించే 'సంఘం శరణం గచ్చామి' అనే సాంఘిక నాటకం కోసం రూపొందించిన కరపత్రం, గోడపత్రికను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం ఆవిష్కరించారు. అనంతరం మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ఈ సాంఘిక నాటకం రామచంద్రపురం జూనియర్ కళాశాల ప్రాంగణంలో డిసెంబర్ 8 న సాయంకాలం 6నుండి రాత్రి 9 వరకు ప్రదర్శింపబడుతుందన్నారు.భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం చేసిన కృషి, ఆశయాలు, పోరాటాలు ప్రజలకు తెలిసేలా 'సంఘం శరణం గచ్చామి' అనే నాటకం ద్వారా కళాకారులు ప్రదర్శిస్తారన్నారు. మానవతావాది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర అందరూ తెలుసుకోవాలన్నారు.

## ఒక వ్యక్తి కోసం కాకినాడ పోర్టును దెబ్బతీయవద్దు...

30 వేల కార్మికులును రోడ్డున పడవేయొద్దు....

ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టపరచండి..

పిడిఎస్ బియ్యం దొంగలను అరెస్టు చేయండి..

కాకినాడ పోర్టు అక్రమాలు జరిగితే సిబిఐ విచారణ చేయండి..

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి సిపిఐ బహిరంగ లేఖ..

కాకినాడజిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) డిసెంబర్ 2 :-...కాకినాడ పోర్ట్ లో అక్రమాలు జరుగుతున్నాయని ఒక మాజీ ప్రజాప్రతినిధి జోక్యం ఉందని సాకుతో కాకినాడ పోర్టును దిగజార్చు వద్దని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పిఠాపురం శాసనసభ్యులు గౌరవనీయులు పవన్ కళ్యాణ్ గారికి కోరారు సోమవారం ఉదయం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు కాకినాడ పోర్టుకు చారిత్రాత్మక చరిత్ర ఉందని 200 సంవత్సరాల క్రితమే కాకినాడ పోర్టు ఏర్పడిందని ఆయన గుర్తు చేశారు 1995 సంవత్సరం నుండి బియ్యం ఎగుమతులు ప్రారంభించారన్నారు ఈ పోర్టు నమ్ముకుని 30 వేల మంది కార్మికులు బతుకుతున్నారని అన్నారు గత వైసిపి ప్రభుత్వం లో పిడిస్ బియ్యం ఆఫ్రికా దేశాలకు తరలి వెళ్లాయని మాజీ ప్రజాప్రతినిధి చేతుల్లో ఇవన్నీ సాగాయని మీ ఆరోపణలు నిజమైతే మీరు రాష్ట్రంలో కేంద్రంలో మీరు అధికారంలో ఉన్నారు కాబట్టి వెంటనే సిబిఐ విచారణకు కోరి వెంటనే ఆయా దోషులను అరెస్టు చేయాలని మధు కోరారు కాకినాడ పోర్టును తరచూ కించపరచవద్దని తప్పు జరిగితే సిబిఐ విచారణ చేసి బియ్యం దొంగలను అరెస్టు చేస్తే సిపిఐ మీకు అభినందన సభ ఏర్పాటు చేస్తుందని మధు తెలిపారు ఇంకా ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కే బోడకొండ తదితరులు పాల్గొన్నారు

## అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు తక్షణం పరిష్కరించాలి.....

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) డిసెంబర్ 2 :-...మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎపి మున్సిపల్ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు కోరారు.



ఈ మేరకు సోమవారము యూనియన్ ప్రతినిధులు రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ అధనపు కమిషనర్ ఏస్. వెంకట రమణ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలగా ఇంజనీరింగ్ విభాగంలో టెక్నికల్, నాన్ టెక్నికల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. టెక్నికల్ ఉద్యోగులకు రూ.29,200, నాన్ టెక్నికల్ ఉద్యోగులకు రూ.24,500 వేతనాలు ఇవ్వాలని ,చనిపోయిన కార్మికుల కుటుంబానికి రూ.10 లక్షలు, వైకల్యం కలిగిన వారికి రూ.5 లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఆదివారాలు, జాతీయ, రాష్ట్ర సెలవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 9వ తేదీలోగా తమ సమస్యలు పరిష్కరించకపోతే 9వ తేదీ నుంచి సమ్మె చేస్తామని వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో సంఘ నాయకులు రాష్ట్ర ఉప అధ్యక్షలు ఏ.స్ ఏసు బాబు, రాష్ట్ర కార్యదర్శి బి. ఏసయ్య రాజు, రాజమహేంద్రవరం ప్రెసిడెంట్ సి. ప్రసాద్ , వైస్ ప్రెసిడెంట్. ఏమ్. సాయి, కార్యదర్శిలు బి. బావాణి కుమార్, కోశాధికారి. బి. శ్రీనివాస్ , బి. దుర్గ గణేష్ మరియు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలు ఆగ్రహం...



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ కరప నిజం బ్యూరో( రామరాజు) డిసెంబర్ 2 :- ...మండల కేంద్రం కరప మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామంలోని కొత్తపేట, నీలయ్యతోలు, మెరక వీధులకు చెందిన ఉపాధి కూలీలు సోమవారం మూడు వారాల నుంచి ఫీల్డ్ అసిస్టెంట్ ఎందుకు తమకు పనులు కల్పించడం లేదని, వెంటనే తమకు పనులు కల్పించాలని కోరుతూ ఆందోళన చేపట్టారు. మేము గత 12 సంవత్సరముల నుండి ఉపాధి పనులు చేస్తున్నామన్నారు. ముందు ఎఫ్ఏ వి. రాము మేము ఎప్పుడు పని కావాలని కోరితే అప్పుడు పని కల్పించే వారిని పేర్కొన్నారు. ఎప్పుడు రాజకీయ, ప్రాంతీయ బేదం, కక్ష సాధింపు చర్యలకు పాల్పడకుండా గ్రామం లోని ఉపాధి కూలీలు అంత సక్రమంగా పనులు చేసుకునే వాళ్లమని తెలిపారు. అయితే ఆయన స్థానంలో ఇప్పుడు పనులను చేయించుచున్న పేపకాయల పాలెంకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్, 3 వీధులకు చెందిన మేము మేట్ ఇళ్ల నాగమణి ద్వారా డిమాండ్ ఇస్తుంటే పని కల్పించడం లేదని వాపోయారు.

## ఓటు నమోదును సద్వినియోగపరచుకోండి.

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) డిసెంబర్ 2 :-... పట్టభద్రుల ఓటు నమోదు కోసం ఈ నెల 9 వరకు అవకాశం ఉన్నందున ఇంకను నమోదు చేసు కోని వారు వెంటనే నమోదు చేసుకోవాలని న్యాయవాది రవిశంకర్ పట్నాయక్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గతంలో ఓటు వేసిన వారు కూడా మరల ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు. 2021 అక్టోబర్ 30 నాటికి ఎంబీబీఎస్, అగ్రికల్చరల్, ఉద్యోగులు, టీచర్లు, గ్రాడ్యుయేట్స్, లా గ్రాడ్యుయేట్స్ పట్టభద్రులై ఉన్నవారు ఓటు హక్కు పొందడానికి అర్హులన్నారు. స్థానికంగా ఆధార్ అడ్రస్ ఉన్నవారు ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగం చేస్తున్నా కూడా ఈ ఉభయ గోదావరి జిల్లాలో పొందడానికి అర్హులని అన్నారు. దరఖాస్తుకు పాస్పోర్ట్ సైజ్ ఫోటో అంటించి డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్ జిరాక్స్, ఓటర్ ఐడి జిరాక్స్ జత పరచాలని పట్నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ఎస్ శ్రీ నగేష్, ప్రసాద్ నాయుడు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ సెంటర్లో ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న ఆటోలు..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) డిసెంబర్ 2 :- ... ఈరోజు ఉదయం కాకినాడ జెడ్పీ సెంటర్ (సబ్ రిజిస్టర్ ఆఫీస్) సమీపంలో ఆటో డ్రైవర్స్, ఆటోలను పెట్టి ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్నట్లు తెలిసిన సమాచారంపై,

నేను మరియు నా సిబ్బందితో వెంటనే సదరు పై ప్రదేశం వద్దకు వెళ్లి ఆటోలను తొలగించి, ఆటో డ్రైవర్స్ కు కౌన్సిలింగ్ నిర్వహించి, ఇకపై సదరు ప్రదేశం వద్ద నిలపకుండా, ట్రాఫిక్ నకు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని చెప్పి, "ఈ" చలాన్ ద్వారా ఫైన్ విధించడమైనది.

# ఝూల్లి హైస్కూల్ లో నమూనాగ్రామపంచాయతీ ఎలక్షన్



చెన్నారావు పేట్ రిపోర్టర్ డిసెంబర్ 2(నిజం చెపుతాము )ఈరోజు చెన్నారావుపేట మండలం లోని ఝూల్లి హైస్కూల్ యందు విద్యార్థులకు నమూనా గ్రామపంచాయతీ ఎలక్షన్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంనకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండలవిద్యాశాఖాధికారి బైరి సరళ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంనకు ముఖ్యఅతిథిగా మండలపరిషత్ అభివృద్ధి అధికారి నల్లా శ్రీవాణి హాజరయ్యారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి ఎం.పి.డి.ఓ.మాట్లాడుతూ విద్యార్థులు గ్రామ పంచాయతీ ఎలక్షన్స్ ఓటింగ్ విధానం పై అవగాహన కలిగి ఉండాలని తెలుపుతూ ఓటు హక్కును తల్లిదండ్రులు వయోజనులు వినియోగించుకునే విధంగా చేయాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు నిర్వహిస్తున్న మాక్ గ్రామపంచాయతీ ఓటింగ్ సరళి ని పరిశీలించారు. విద్యార్థులకు ఓటింగ్ ప్రాముఖ్యత ను వివరించారు. ఎం.ఈ. ఓ. మాట్లాడుతూ విద్యార్థులు గ్రామపంచాయతీ ఎన్నికల పై పూర్తిఅవగహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు పుల్లూరి జగన్మోహన్, వెంకటేశ్వర రావు, నాగేంద్ర చారి,సరితా,అశోక్,అనిత,శైలజ,పద్మ,భిక్షపతి, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ ఝూన్సీ రాజేందర్ రెడ్డి



తొర్రూర్ డిసెంబర్ 02 (నిజం చెబుతాం) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ని కలిసిన పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి, మరియు నియోజకవర్గ ఇంచార్జ్ ఝూన్సీ రాజేందర్ రెడ్డి కలిశారు. ముఖ్యమంత్రి అక్క బాగున్నావా అంటూ ఝూన్సీ రెడ్డి నిఅప్యాయంగా పలకరించారు.ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి ని పలకరిస్తూ యంగ్ లీడర్ అంటూ సంబోధిస్తూ పాలకుర్తి ఐలమ్మ అని ఆప్యాయంగా పలకరించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝూన్సీ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం.. సంక్షేమం కోసం చేయూతను అందించాలని అదేవిధంగా పెండింగ్ లో ఉన్న పనులు రైతుల రుణ మాఫీ, కెనాల్ కాలువలు, పూర్తి రోడ్ల మరమత్తులు, నియోజకవర్గ మార్కెట్ ల అభివృద్ధికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విజ్ఞప్తి మేరకు కావాల్సిన నిధులు త్వరలో మంజూరు చేస్తున్నాను హామీ ఇచ్చారు.

# ముంబై ఒలంపియాడ్ కు తొర్రూర్ ఉపాధ్యాయురాలు వందన ఎంపిక



తొర్రూరు డిసెంబర్ 02 (నిజం చెబుతాం) తొర్రూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పనిచేస్తున్న భౌతికశాస్త్ర ఉపాధ్యాయునిగా రాపర్తి వందన హెచ్ బి సి ఎస్ సి ముంబై వారు నిర్వహిస్తున్న ఒలంపియాడ్ ఎక్స్పోజర్ క్యాంప్ ఫర్ టీచర్స్ కొరకు ఎంపికయ్యారు డిసెంబర్ 4 2024 నుండి డిసెంబర్ 7 2024 వరకు నాలుగు రోజులు హెచ్బిసిఎస్సి ముంబై నందు కెమిస్ట్రీ క్యాంప్ అటెండ్ కావడం కొరకు వెళ్లడం జరుగుతుంది. గతంలో హెచ్ బి సి ఎస్ నిర్వహించిన ఫిజిక్స్ మరియు ఆస్ట్రోనామిక్ క్యాంపులను కూడా వెళ్లి వచ్చి తగిన తర్ఫీదు పొంది విద్యార్థులతో ఆ విషయాలను పంచుకొని పాఠ్యాంశాలే కాక పోటీ ప్రపంచానికి తగిన విధంగా విద్యార్థులను ట్రైన్ చేయడంలో తన వంతు పాత్ర పోషించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయ బృందం లింగమూర్తి, బ్రహ్మానంద రెడ్డి, వీరస్వామి, చంద్రమౌళి, యాకస్వామి, రేణుక, జ్యోతి తదితరులు అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి నా సంకల్పం

## - ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి

మిడ్జిల్ మండల్ డిసెంబర్ 2(నిజం చెపుతాం) జడ్చర్లనియోజకవర్గంలోని ప్రభుత్వపాఠశాలల్లోని పాఠశాలవిద్యార్థులకు ఎమ్మెల్యేగారుషూపంపిణీచేసున్నారు నాడు బాలానగర్ లో ప్రభుత్వ బాలుర మరియు బాలికల%గ్షాఞూ%పాఠశాలలలోనీ విద్యార్థులకు షూ ను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఖర్చులతో ఉచితంగా కానుకగా షూ అందిస్తున్న నేడు బాలానగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర మరియు బాలికల పాఠశాలలలోని విద్యార్థులకు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి గారుషూ ను పంపిణీ చేశారు.సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యాభ్యాసం కొనసాగించాలననే సంకల్పంతో నా సొంత నిధులతో వారికి ప్రోత్సాహంగా షూ ను అందజేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యాభ్యాసం లభిస్తుందని అన్నారు. ఐదు రోజుల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి బాలానగర్, మిడ్జిల్ మండలాలకు డిగ్రీ కళాశాలలుమరియురాజాపూర్ మండలానికిఇంటర్మీడియట్ కళాశాలని మంజూరు చేయాలని కోరడం జరిగిందని అన్నారు.అందులోముఖ్యమంత్రి గారు రాజాపూర్ మండలానికి ఇంటర్మీడియట్ కళాశాలను మంజూరు చేశారని తెలిపారు.%జూ=% కార్యకలాపాల ద్వారా జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తానని తెలిపారు.ఈ విద్యా సంవత్సరం జరిగే పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచి 100% ఉత్తీర్ణత సాధించాలని కోరారు.వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వం పాఠశాలల విద్యార్థులకు షూతో పాటు స్కూల్ బ్యాగు, వాటర్ బాటిల్ నీ ఇస్తానని తెలిపారు.

# చెన్నారావుపేట హైస్కూల్ యందు మండల స్థాయి గణిత ప్రతిభా పోటీలు

చెన్నారావు పేట్ రిపోర్టర్ డిసెంబర్ 2(నిజం చెపుతాము )మండల గణిత ఫోరమ్ అధ్యక్షులుగోపు ఇంద్రకర్ణాకర్ రెడ్డిఈరోజు చెన్నారావుపేటహైస్కూల్ యందు మండల స్థాయిలో విద్యార్థులకు గణిత ప్రతిభా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.పాపమ్మ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంనకు మండలవిద్యాశాఖాధికారి బైరి సరళ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి ఎం.ఈ. ఓ. మాట్లాడుతూ విద్యార్థులకు గణితం పట్ల పూర్తి అవగాహన కలిగి గణిత ప్రతిభా పోటీలలో పాల్గొని గణితం పై పట్టు సాధించాలని విద్యార్థులకు తెలిపారు. అలాగే చెన్నారావుపేట హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం.పాపమ్మ మాట్లాడుతూ మానవాళి. అభివృద్ధి కి గణితశాస్త్ర ప్రాముఖ్యత గురించి పూర్తిగా వివరించారు.అలాగే మండల గణిత ఫోరమ్ అధ్యక్షులు గోపు ఇంద్రకర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ గణిత ప్రతిభా పోటీలలో విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. మండల స్థాయి గణిత ప్రతిభా పోటీల విజేతలు హైస్కూల్ పాఠశాలల నుండి ప్రథమ బహుమతి బి.మధుమతి ఝూల్లి హైస్కూల్, ద్వితీయ బహుమతి నాగ చైతన్య ఝూల్లి హైస్కూల్, తృతీయ బహుమతి వి.ఆకాష్ ఉప్పరపెల్లి హైస్కూల్ ,ఆర్..స్పందన ఉప్పరపెల్లి హైస్కూల్, సి.హెచ్.సౌమ్య చెన్నారవుపేట హైస్కూల్ నుండి గెలుపొందారు.కెజిబివి మోడల్ పాఠశాలల నుండి ప్రథమ ఎం.అనూష,ద్వితీయ ఎం.స్రవంతి,తృతీయ బహుమతి బి.కార్తిక్ గెలుపొందారు. మండల స్థాయిలో గెలుపొందిన విజేతలు డిసెంబర్ 11 న మామునూరు క్యాంప్ హైస్కూల్ యందు నిర్వహించే జిల్లా స్థాయి గణిత ప్రతిభా పోటీలలో పాల్గొనాలని గణిత ఫోరమ్ అధ్యక్షులు గోపు ఇంద్రకర్ణాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గణిత ఫోరమ్ మండల ప్రధాన కార్యదర్శి అంగోతు భద్రయ్య , స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈదునూరి రవీందర్ రెడ్డి మరియు గణిత ఫోరమ్ సభ్యులు కొక్కొండ రజిని,పుల్లూరి జగన్మోహన్, సతీష్ కుమార్, రమేష్,షరీఫ్,రజిత మరియు సీఆర్పీ సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం రుణమాఫీ చేసుడా మా రైతుల సావు సూసుడా ఏదో ఒకటి జరగాలి

## - మందుల యాకూబ్ కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి

నరసింహుల పేట డిసెంబర్(02) నిజం చెపుతాం రిపోర్టర్ నరసింహుల పేట మండలంలో రైతు వేదిక లో అధికారులు నిలదీసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఉండి కాకపోతే మిగతా రైతుల పరిస్థితి ఎట్లా నాలుగో విడత లో వస్తుందనుకుంటే రాలేదు మా పరిస్థితి ఏంటి అని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు కొంతమంది రైతులు మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ బొబ్బ అశోక్ రెడ్డి అజ్మీర హాస్య మరియు కొంతమంది రైతులు అధికారులు నిలదీంచడం జరిగింది ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ మండలంలోని 50% మంది రైతులందరికీ అందని ద్రాక్ష గానే మిగిలింది అని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్ అన్నారు రుణమాఫీ కానీ రైతుల తోటి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ధర్నా నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూసంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్య ధోరణి వల్ల అర్హత గల రైతులందరికీ రుణమాఫీ శాపంగా మారింది ప్రభుత్వం ప్రకటించిన నాలుగు విడుతలల్లో రెండు లక్షల లోపు ఉన్న 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదు ప్రభుత్వం రెండు లక్షలకు పైగా ఉన్న మొత్తాన్ని తిరిగి బ్యాంకులో డిపాజిట్ చేస్తే రుణమాఫీ వర్తిస్తుందని మాయ మాటలు చెప్పి అమాయకమైన రైతుల తోటి నగదు మొత్తం జమ చేసుకుంది కానీ రుణమాఫీ చేయలేదు బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం తోటి ఒకరి ఆధార్ కార్డుకు మరొకరి అకౌంటు నెంబర్ను లింక్ చేయడం వల్ల 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదు ప్రభుత్వమేమో రెండు లక్షల లోపు రుణాలు 100% మాఫీ అయింది అని ఈరోజు పత్రికా ప్రకటన చేసింది మరి ఈ 50% మంది రైతులకు రుణమాఫీ కాలేదు దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు? ప్రభుత్వ తప్పిదాల వల్ల రైతులు నష్టపోవాల్సిందేన? రుణాలు ఇచ్చిన బ్యాంకర్లేమో నోటీసులు జారీ చేస్తున్నారు? కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలో భాగంగా ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు నరసింహుల పేట మండల కేంద్రంలో 50 శాతం మంది రైతులు రుణమాఫీ కానీ వారు ఉన్నారు తక్షణమే ప్రభుత్వ అధికార యంత్రాంగం స్పందించి ఇక్కడ రుణమాఫీ కానటువంటి రైతుల డాటాను సేకరించి వారికి రుణమాఫీ చేయాలి లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తాము రిలే నిరాహార దీక్షలు చేపట్టి అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి కూడా వెనుకాడబోము అని హెచ్చరిస్తున్నాము ఈ ప్రభుత్వం మాకు రుణమాఫీ చేసుడా లేక రైతుల సావు సూసుడా ఏదో ఒకటి తేలాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో రైతులు భయ మహేష్ రమేష్ సిరి నాయక్ అశోక్ రెడ్డి ఐలయ్య ఈర్య వెంకటయ్య తదితరులు రైతులు పాల్గొన్నారు



# సంక్షేమ హాస్టల్ల సందర్శనకు వెళ్ళిన బిఆర్ఎస్ నాయకులు అడ్డుకున్న అధికారులు, పోలీసులు

## - పాఠశాలలో కళాశాల గేట్ల ముందు కూర్చుని నిరసన తెలియజేసిన బీఆర్ఎస్ నాయకత్వం

తొర్రూర్ డిసెంబర్ 02 (నిజం చెబుతాం)మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ కేంద్రంలో నడుస్తున్న మైనార్టీ, కస్తూర్బా సాంఘిక సంక్షేమ తదితర గురుకుల పాఠశాల/ కళాశాలాల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ తో అనేక మంది విద్యార్థినీ/విద్యార్థులు మరణించడం వరుసగా జరుగుతూ వస్తుంది, అందులో జరుగుతున్నది. అవినీతి అక్రమాలు, పిల్లల ఆత్మహత్యలు , వేధింపులు తదితర సౌకర్యాలు , కాలం చెల్లిన పరుపులు, అరకుర సౌకర్యాలు తదితర అంశాల గురించి తెలుసుకోవడానికి వెళ్ళిన బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం మరియు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులను వెళ్లగా ఈరోజు ఆయా కళాశాలల యాజమాన్యం లోపలికి అనుమతించకుండా , వాస్తవ పరిస్థితులను తెలుసుకోకుండ గేట్లకు తాళం వేసుకొని నిరంకుశంగా ప్రవర్తించిన రేవంత్ రెడ్డి సర్కార్ నిరంకుశత్వం.ప్రతినిధి బృందాన్ని లోపలికి అనుమతించకపోవడానికిగల కారణాలు, పిల్లలకు జరుగుతున్న అన్యాయం వారు జీవిస్తున్న విధానం, అభద్రతాభావం అరకొర సౌకర్యాలు భోజనాలు సౌకర్యాలు తదితర అంశాలు బయటికి వస్తే అని రేవంత్ రెడ్డి భయపడి ఇట్లాంటి దుశ్చర్యలకు పాల్పడ్డాడని భావిస్తున్నాం , త్వరలో వాస్తవాలు బయటకు వస్తే దానిపై తగిన కార్యాచరణతో టిఆర్ఎస్ పేద ప్రజలకు పేద బిడ్డలకు అండగా ఉండి పోరాడుతదని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పొరపాటు చిన్న అంజయ్య ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాస రావు, మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎస్కే అంకుల్స్, కోపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ కల్వకొలను జనార్ధన్ రాజు, బిఆర్ఎస్ నాయకులు ధరావత్ జై సింగ్, 13వ ,వార్డ్ కౌన్సిలర్ గుగులోత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన గురుకుల బాట ప్రభుత్వం వెన్నులో వణుకు పుట్టిస్తోంది...

## - బిఆర్ ఎస్ జిల్లా నాయకులు జంపన్న.

ఏటూరునాగారం( ములుగు) డిసెంబర్2 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:రాష్ట్ర పార్టీ పిలుపు మెరకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి , భూక్య జంపన్న, బడే నాగజ్యోతి, పార్టీ సీనియర్ నాయకులు గోవింద్ నాయక్ అలాగే ప్రతినిధులు స్థానిక కార్యకర్తలం అందరం జాకారం లోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో పర్యటించి, విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడం జరిగింది.విద్యార్థులు అన్నంలో పురుగులు ఉన్నాయని, దోమలు కుడుతున్నాయని, నాణ్యమైన ఆహారం కరువైందని అనేక సమస్యలు మాతో చెప్పుకున్నారు.మా నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ఉన్నత విద్యావంతులు, మేధావి మేము కూడా సభ్యత సంస్కారం గల వాళ్ళం. అధికారులతో, ముఖ్యంగా ఉపాధ్యాయులతో ఎలా మెలగాలో తెలిసిన వాళ్ళం.కానీ, రాష్ట్ర ప్రభుత్వ గురుకులాలను బాగు చేయడం పైన పెట్టాల్సిన దృష్టి ఆ సమస్యలు వింటూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, మా వంతు కృషి చేస్తున్న రాకేష్ రెడ్డి లాంటి వాళ్ళను మమ్మల్ని బదనం చెయ్యాలని చూస్తున్నారు. కానీ, నిజానిజాలు ప్రజలు గమనిస్తూనే ఉంటారుమా పార్టీ పిలుపు మేరకు, గురుకులాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలన్న ఉద్దేశ్యం తో.. వస్తూ వస్తూ పిల్లల మీద ఎంతో ప్రేమతో, పెద్ద మనసుతో చలికాలం కాబట్టి విద్యార్థులకు దుప్పట్లు పంచము , అలాగే పరిశుభ్రత కోసం స్వయంగా మేమే మా బృందం అంతా బ్లీచింగ్ పౌడర్ తో శానిటేషన్ చేయడం జరిగింది.ఈ క్రమంలో పిల్లలతో ఎంతో ఆప్యాయంగా మెలగడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు సైతం ఎంతో సంతోషంగా మాతో పాల్గొన్నారు. ఇదే దృష్టి సమస్యల పరిష్కారం మీద పెట్టి ఉంటే బాగుండేది.ఎవరెన్ని కుట్రలు చేసినా, మా పార్టీ నాయకత్వం గురుకులాల సమస్యలు వెలికితేయడం లో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు.



# క్రమశిక్షణ నిజాయితితో విధులు నిర్వర్తించాలి

## - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 02 (నిజం చెపుతాం)అంకిత భావంతో సేవలందిస్తూ స్టేషన్‌కు వచ్చిన బాదితులకు భరోసా ఇవ్వాలి.నూతన కానిస్టేబుల్ లకు ఎస్పీ దిశానిర్దేశం.పోలీసులు విధి నిర్వహణలో అంకిత భావంతో పని చెయ్యాలని, పోలీసింగ్ ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు సేవలు అందించాలని వృత్తిపరమైన జీవితంలో ఉన్న స్థాయికి ఎదగాలని బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి భరోసా ఇచ్చేలా విధి నిర్వహణ ఉండాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ అన్నారు.వనపర్తి జిల్లా నుండి పోలీస్ శాఖకు ఎంపికైన 118 మంది ఇందులో 85 మంది సివిల్ కానిస్టేబుళ్లు, అందులో 26 మంది సివిల్ మహిళ కానిస్టేబుళ్లు, 33 మంది ఆర్మడ్ కానిస్టేబుళ్లు, అందులో 03 మంది ఆర్మడ్ మహిళ కానిస్టేబుళ్లు, వివిద పోలీస్ శిక్షణ కేంద్రాలకు శిక్షణకు వెళ్ళి 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని కానిస్టేబుళ్ళతో సోమవారం రోజు జిల్లా పోలీసుకార్యాలయంలోని సమావేశ భవనంలో పోలీసు విధులుగురించి మరియు క్రమశిక్షణ తదితర అంశాల గురించి దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్.నూతన కానిస్టేబుళ్లు అందరికీ 15 రోజుల పాటు రైటర్ , కోర్టు డ్యూటీ, భరోసా, సఖి, షి టీం, రిసెప్షన్, సి సి టి ఎన్ ఎస్ బీట్ సిస్టం, వెహికల్ చెకింగ్, కార్డన్ అండ్ సెర్చ్, డయల్ -100 కాల్స్ అటెండ్, ఔట్ డోర్ ట్రైనింగ్,బందోబస్తు మరియు జిల్లా పోలీస్ కార్యాలయంలోని వివిధ విభాగాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఎస్పీ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. కొత్తగా విధుల్లో చేరనున్న కానిస్టేబుళ్లకు బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి మేమున్నామనే భరోసా కల్పించాలని దిశానిర్దేశం చేశారు.మీరు పోలీస్ కాక ముందు బాధితుడికి పోలీస్ ఏలాంటి న్యాయం కావాలని



ఆశించారో ఇప్పుడు మీ నుండి బాధితులు ఆ విధంగా న్యాయం కావాలని ఆశిస్తారని వాటిని నెరవేర్చే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. విధి నిర్వహణలో కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యమివ్వాలన్నారు. పోలీసు శాఖలో పూర్తి బాధ్యతలు నిర్వహించేందుకు ఎంపిక చేయబడిని ప్రతి ఒక్కరు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు గురికా కుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలు ఆదరిస్తారన్నారు. పోలీస్ శాఖలో ఉద్యోగం అంటేనే అనేక సవాళ్లతో కూడుకున్న ఉద్యోగమని మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. పోలీస్ జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైనదని, అధికారులు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. పోలీసులకు ప్రధాన బాధ్యత ప్రజల రక్షణ అని, వారి హక్కులకు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రజలతో



మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని చెప్పారు. పోలీసు శాఖ అంటేనే క్రమశిక్షణకు మారుపేరని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని అంకిత భావంతో సేవలుంది స్త వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. నేరాల నియంత్రణ కొత్త టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ పోలీసులకు మంచి గుర్తింపు ఉన్నదని, చట్టబద్ధమైన పౌరులుగా మీ సేవలను చూసి సమాజం గౌరవించేలా ఉండాలన్నారు. ప్రతిఒక్కరూ క్రమశిక్షణ , నిబద్ధతతో పనిచేసి పోలీస్ వ్యవస్థకు కృషి చేయాలని, వనపర్తి జిల్లాకు, తెలంగాణ పోలీస్ కు, మంచి పేరు తేవాలని ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ,రాందాస్ తేజవత్, సాయుధ దళాల అదనపు ఎస్పీ, వీరారెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్, అప్పలనాయుడు,రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్,వినోద్, నూతన కానిస్టేబుళ్ళు, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలు కాంగ్రెస్ కార్యాలయాలుగా మారిన వైనం



గోపాల్పేట మండల రిపోర్టర్ సోమవారం (నిజం చెబుతాం) గోపాల్పేట మండలం ఏదుట్ల గ్రామంలో అన్నదమ్ముల భూతాగాధాలలో వాస్తవాలకు విరుద్ధంగా ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ నాయకులు చెప్పిన దానికి కొమ్ము కాస్తున్నాడంవల్ల సాయి రెడ్డి అనే రైతు పలుమార్లు ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరిగి, ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో సాక్షాత్తు కలెక్టర్ కార్యాలయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలకు ఇదే నిదర్శనం. ఒక రైతు ప్రభుత్వ కార్యాలయంలో ఆత్మహత్యాయత్నం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటు. కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బి బాలరాజు తిరుపతి యాదవ్ వెంకటేశ్వరరావు శంకరయ్య నక్క కృష్ణయ్య కాశీనాథ్ సత్యనారాయణ మన్నెం నాయక్ మతీన్ పాల్గొన్నారు

# కలెక్టర్ కు ఎస్సి ఫెడరేషన్ సభ్యులు వినతి పత్రం అందజేత

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 02 (నిజం చెపుతాం) శ్రీరంగాపురం మండల కేంద్రంలో ప్రజల సామూహిక మూత్రశాలల కు స్థల సేకరణకు ఆదేశాలు ఇవ్వాలి.మండల కన్వీనర్ జె.పర్వతాలు ఇస్తూ వాటికి అవసరమైన నిధులను ప్రభుత్వం నుండి మంజూరు చేసి నిర్మించాలి జిల్లా కన్వీనర్ బి .రమేష్ సోమవారం జిల్లా కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో ఎస్సీ ఫెడరేషన్ శ్రీరంగాపూర్ మండల సభ్యులు పలు సమస్యలపై వినతిపత్రం కలెక్టర్ ఆదర్శ్ సురభి గారికి ఇవ్వడం జరిగింది. శ్రీరంగాపురంలో దినదిన అభివృద్ధి చెందుతున్న మండల కేంద్రంలో 1) గాంధీ, మహాత్మ జ్యోతిరావు పూలే ప్రయాణ ప్రాంగణం (బస్టాండ్) లో మరియు వ్యాపార కేంద్రమైన అంబేద్కర్ చౌరస్తాలో ప్రజలకు కనీస అవసరాలకు సామూహిక మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక నిత్యం మండల కేంద్రానికి వచ్చి పోయే ప్రజలతోపాటు ప్రతినిత్యం ప్రయాణించే మహిళలు, చదువుల కొరకు వచ్చి పోయే విద్యార్థినిలు, మార్కెట్ (సంత రోజు కాకుండా మామూలు రోజుల్లో కూడా) కు వచ్చిపోయే మహిళలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నందున పైన పేర్కొన్న రెండు చౌరస్తాలలో సామూహిక మూత్రశాలల కొరకు ప్రభుత్వ లేదా ప్రైవేట్ స్థలాలను అయినా స్థల సేకరణ గావించి ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలి.2).. నిత్యం కొన్ని వందల మంది ప్రయాణిస్తున్న శ్రీరంగాపురం మండల కేంద్రంలో ప్రయాణ ప్రాంగణాల వసతులు లేక వర్షాలకు, ఎండలకు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నందున. అంబేద్కర్ చౌరస్తా లో ఉన్న పాత గ్రామపంచాయతీ స్థలంలో గ్రౌండ్ ఫ్లోర్లో బస్సు షెల్టర్ గ్రామపంచాయతీ అవసరాల కొరకు వచ్చి పోయే వృద్ధులకు ఒక గది ప్రత్యేకంగా క్రింద నిర్మించి) ఫస్ట్ ఫ్లోర్లో గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మించాలి. అలాగే గాంధీ , మహాత్మ జ్యోతిరావు పూలే చౌరస్తాలో (బస్టాండ్ చౌరస్తా) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం చే నిర్మింపబడి నిరుపయోగంగా ఉన్న బస్సు సెంటర్ ను ఉపయోగంలోకి తీసుకురావాలని ఎస్సి ఫెడరేషన్ శ్రీరంగాపూర్ టౌన్ శాఖ విన్నవిస్తున్నది.



# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 02 (నిజం చెపుతాం) ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యంలతో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 32 ఫిర్యాదులు వచ్చినట్లు ?కలెక్టర్ ?తెలిపారు.సర్వే డేటా ఎంట్రీ వేగంగా పూర్తి చేయాలి.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి డేటా ఎంట్రీ ప్రక్రియను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే ఫారం లను ఆన్లైన్ డేటా ఎంట్రీ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఎలాంటి పొరపాట్లు లేకుండా, నాణ్యతగా డేటా ఎంట్రీ చేయాలని సూచించారు.ప్రతిరోజు డేటా ఎంట్రీ టార్గెట్ ను పూర్తి చేయాలన్నారు. ఫారమ్స్ ను చాలా జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పండుగ వాతావరణం లో ప్రజా పాలన విజయోత్సవాలు.పండుగ వాతావరణం లో ప్రజా పాలన విజయోత్సవాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. డిసెంబర్ 9 తేదీ వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో విజయోత్సవ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి నుండి 13 ఫిర్యాదులు స్వీకరణ

## - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 02 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధ ఐపిఎస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలుసూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు.ప్రజావాణిలో మొత్తం 13 ఫిర్యాదులు 12,భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు,1, పరస్పర గొడవకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.



# వైద్య,ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హెచ్ఐవి పై ర్యాలీ

## - జిల్లెల చిన్నారెడ్డి. జిల్లా కలెక్టర్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 02 (నిజం చెపుతాం)అవగాహనతోనే హెచ్ఐవీ వ్యాధి వ్యాప్తిని అరికట్ట వచ్చని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి అన్నారు.డిసెంబర్ 1 తేదీన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుంచి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హెచ్ఐవి పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మెగా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ లు హాజరై జెండా ఊపి ప్రారంభించారు.ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల సమాజంలో ఉండే అసమానతలు తొలగాలని చెప్పారు. హెచ్ఐవి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అవగాహనతోనే హెచ్ఐవీ వ్యాధి వ్యాప్తిని అరికట్ట వచ్చున్నారు. ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెప్పారు.కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి శ్రీనివాసులు, వైద్యులు, వైద్యశాఖ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# అవగాహనతోనే ఎయిడ్స్ నిర్మూలించవచ్చు

## - వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 02 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రంలో నేడు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అవగాహనతోనే ఎయిడ్స్ నిర్మూలించవచ్చునని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఎయిడ్స్ నియంత్రణపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఎయిడ్స్ అంటువ్యాధి కాదని బాధితులకు ధైర్యం నింపాలన్నారు.వనపర్తి గవర్నమెంట్ జర్నల్ ఆసుపత్రిలో లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంట్ ను ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి పట్టణంలోని గోపాల్పేట్ రోడ్ లో(ఎం సి హెచ్) ప్రభుత్వ ప్రసూతి జర్నల్ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపి రిజిస్ట్రేషన్ కేంద్రం, ఫార్మసీ, ఆక్సిజన్ ప్లాంట్, లేబర్ రూమ్, (ప్రసూతి గది) నీయోనాటిల్ కేర్ కేంద్రాలను ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారు.ఎమ్మెల్యే మేఘా రెడ్డి ప్రభుత్వ జర్నల్ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందుతుందా లేదా అని రోగులను అడిగి తెలుసుకోవడం జరిగింది రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి డాక్టర్లకు సూచించారు.

# ఘనంగా యాదవుల కార్తీక మాస వన భోజనాలు




శేరిలింగంపల్లి, డిసెంబర్ 02 ( నిజం చెపుతాం ) : - నక్క ఉమేష్ యాదవ్, నక్క శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహణ ముఖ్య అతిథిగా హాజరైన పరిగి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ స్టార్ త్రినేత్రం, హయత్ నగర్: తెలుగు రాష్ట్రాల్లో కార్తీక మాస వనభోజనాల సందడి కొనసాగుతుంది. కార్తీక మాసంలో ప్రత్యేక పూజలతో పాటు వనభోజనాలకు చాలా ప్రాముఖ్యత ఉంది. ఆదివారం వనస్థలిపురం జింకల పార్కులో నక్క ఉమేష్ యాదవ్, నక్క శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వనభోజనాలు, వివాహ పరిచయ కార్యక్రమానికి యాదవ ఉద్యోగులు, రాజకీయ నాయకులు, యాదవులు జిల్లా వ్యాప్తంగా భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, బీసీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ అధ్యక్షులు బి.అనంతయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నక్క ఉమేష్ యాదవ్, నక్క శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ..కార్తీక మాస వనభోజనాలు కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. అదే విధంగా తమ తల్లిదండ్రులు నక్క యాదగిరి స్వామి యాదవ్, నక్క వెంకటమ్మ యాదవ్ పేరు మీద ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ ఫౌండేషన్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ఎంతో మంది పేద విద్యార్థుల విద్యకు ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంత స్కూళ్లలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడంతో పాటు పలు పాఠశాలలకు డిజిటల్ బోధన కోసం ప్రొజెక్టర్లు అందజేస్తున్నామని నక్క ఉమేష్ యాదవ్, నక్క శ్రీనివాస్ యాదవ్ తెలియజేశారు. ప్రస్తుతం బీసీ కులగణనలో యాదవులందరూ తప్పనిసరిగా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో యాదవులు అన్ని పదవులకు పోటీ చేయాలని, యాదవులంతా ఐకమత్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, బీసీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ..ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో యాదవులలో ఒక్క మంత్రి కూడా లేకపోవడం బాధాకరమైన విషయమన్నారు.రాజకీయంగా యాదవులు చాలా వెనుకబడి ఉన్నారని, కాబట్టి యాదవులలో కాంగ్రెస్ పార్టీ సీనియర్లలో ఒకరికి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి కేటాయించాలని భేరి రామచందర్ యాదవ్ ప్రభుత్వాన్ని యాదవ సంఘం తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నక్క ఉమేష్ యాదవ్, నక్క శ్రీనివాస్ యాదవ్ కు పలువురు కృతజ్ఞతలు తెలియజేశారు విద్యావంతుల వేదిక సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్ యాదవ్, అందెల కుమార్ యాదవ్, త్రినాథ్ యాదవ్, యాదవ్ బంధుమిత్రుడు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డాక్టర్ వికాస్ జన్మదిన వేడుకలు



చందుర్తి డిసెంబర్ 2(నిజం న్యూస్): డాక్టర్ వికాస్ జన్మదిన వేడుకలు మల్యాల గ్రామంలో అభిమానులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ డాక్టర్ వికాస్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని, మరిన్ని సేవా కార్యక్రమంలో అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వికాస్ అభిమానులు, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి

షాద్ నగర్ నిజం చెపుతాం డిసెంబర్ 2 రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ కేంద్రంలోని మున్సిపాలిటీ 19 వార్డ్ పటేల్ రోడ్డుకు చెందిన సక్కుబాయికి సీఎం రిలీఫ్ ఫౌండ్ 60,000 చెక్ అందించడం జరిగింది పట్టణ అధ్యక్షులు కొంకాళ్ళ చెన్నయ్య అగ్గునూరి బస్వం అప్ప షార్ఫొద్దీన్, ఫయాజ్, మన్నే రవి, నీరటి వాసు, రాజమోని రాజు, గుగ్గిళ్ల రవి రాజమోని జగదీష్ తదితరులు



# జిల్లా పరిషత్ పాఠశాలకు ఎన్నారైల విరాళం




చందుర్తి, డిసెంబర్ 2(నిజం న్యూస్): చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు పొలాస శంకర్, పొలాస అంజయ్య వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 20 వేల రూపాయలను జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు శరత్ చంద్రకి అందించారు..పొలాస శంకర్ వారి తల్లిదండ్రులు అయినటువంటి పొలాస రాములు, పొలాస బాలవ్వ వారి జ్ఞాపకార్థం పదివేల రూపాయలను, పొలాస అంజయ్య వారి తల్లిదండ్రులైన పొలాస పరుశరాములు, పొలాస ఈరవ్వ వారి జ్ఞాపకార్థం పదివేల రూపాయలను జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఇట్టి డబ్బులను పాఠశాల మరమ్మతులకు గాని లేదా ఇతర ఏమైనా పనులకు గాని వాడుకోవాలని వారు తెలియజేశారు, వీరిద్దరూ సౌదీకి జీవనోపాధి నిమిత్తం వెళ్లి, ఉన్న ఊరును చదువుకున్న పాఠశాలను మరిచిపోకుండా ఎన్నోసార్లు ఎన్నో రకాలుగా వారికి తోచిన సహాయాన్ని చేస్తున్నారని గ్రామస్తులు వారిని అభినందిస్తున్నారు. అలాగే వారు ఇంకా ముందు ముందు ఎన్నో ఎన్నో కార్యక్రమాల్లో ఇలా సహాయం చేయాలని కోరుకున్నారు.

# రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన త్రివేణి విద్యార్థులు



శేరిలింగంపల్లి, డిసెంబర్ 02 ( నిజం చెపుతాం ) : - జిల్లా స్థాయిలో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనకు మదీనా గూడ, శేరిలింగంపల్లి బ్రాంచిలకు చెందిన త్రివేణి స్కూల్ విద్యార్థులు తయారుచేసిన 12 ప్రాజెక్ట్స్ తో జిల్లాస్థాయిలో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ పోటీకి రంగారెడ్డి జిల్లా లోని వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు తమ తమ ప్రాజెక్టులతో పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీలో మదినగూడ బ్రాంచ్ సీనియర్ విభాగంలో రెండు ప్రాజెక్టులకు డిస్టిక్ ఫస్ట్ ప్రైస్ మరియు డిస్ట్రిక్ట్ సెకండ్ ప్రైజ్ లభించినట్లు స్కూల్ యాజమాన్యం తెలిపింది. జూనియర్ విభాగంలో డిస్టిక్ ఫస్ట్ ప్రైస్ మరియు డిస్ట్రిక్ట్ సెకండ్ ప్రైజ్ లభించాయి, పాల్గొన్న విద్యార్థుల్లో సీనియర్ విభాగంలో మొదటి ప్రైజ్ మరియు జూనియర్ విభాగంలో సెకండ్ ప్రైజ్ లభించాయి.సీనియర్ విభాగంలో రంగారెడ్డి జిల్లా మొదటి బహుమతిగా 1. రిసోర్స్ మేనేజ్మెంట్ విభాగంలో " పోటీ పరీక్షల పేపర్ లీకేజ్ అరికట్టే ప్రాజెక్ట్ 9 వ తరగతి కి చెందిన కే. మనస్వని, నూతన లక్ష్మిలకు లభించాయి. 2 ఆర్గానిక్ ఫార్మింగ్ విధానంపై ప్రాజెక్టులో 9 వ తరగతి కి చెందిన ఎ. లక్ష్మి సహస్ర, నక్షత్ర లకు లభించాయి. జూనియర్ వివిధభాగంలో మొదటి బహుమతి విద్యార్థులు 1 మ్యాథమెటికల్ మోడలింగ్ లో క్యాలిక్యులేషన్స్ ఆఫ్ యాంగిల్స్ ప్రాజెక్టుకు 7 వ తరగతి కి చెందిన శశిధర్, లక్ష్మి శాన్విక లకు లభించాయి. సీనియర్ విభాగంలో రిసోర్స్ మేనేజ్మెంట్ లో డిస్ట్రిక్ట్ రెండో బహుమతి . 1 ఫుడ్ స్టెప్ ఎనర్జీ " అన్విత, హాసిని లకు, 2. నాచురల్ ఫామింగ్ విభాగంలో స్నేహిత రెడ్డి జూనియర్ కేటగిరి లో డిస్ట్రిక్ట్ రెండో బహుమతి లభించాయి. 1 ట్రాన్స్పోర్ట్ అండ్ కమ్యూనికేషన్ లో - జీబ్రా క్రాసింగ్ వద్ద రోడ్ యాక్సిడెంట్లో నివారించుటకు గాను సంజిత్, గోపాల్ చౌదరి లకు,2 నాచురల్ ఫార్మింగ్ 7 వ తరగతి చదివే అననయ ప్రధాన్ లకు బహుమతులు లభించాయి. ఈ ప్రదర్శనలో అద్భుత విజయాలు సాధించిన విద్యార్థులను త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ప్రత్యేకంగా అభినందించారు, ఇలాంటి విజయాలు ఎన్నో సాధించాలని, విద్యార్థులు స్టేట్ లెవెల్ లో జరిగే వైజ్ఞానిక ప్రదర్శన కూడా ప్రథమ స్థానంలో నిలిచే విధంగా కృషి చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో త్రివేణి స్కూల్స్ సి ఆర్ ఓ సాయి నరసింహారావు, ప్రిన్సిపల్ లక్ష్మీ ప్రసన్న, జగదీష్ బాబు, మరియు సైన్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# 7వ రోజూ కొనసాగిన ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 2 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మణుగూరు మున్సిపల్ కమిషనర్ ఆదేశం మేరకు మున్సిపల్ సిబ్బంది వరుసగా 7వ రోజుకూడా ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించారు.చివరి ఆక్రమణ తొలగేవరకు ఈ కార్యక్రమము సాగుతుందని వారు తెలిపారు..ఒక సారి తొలగించాక మళ్ళీ ఫుట్ పాత్ ను ఆక్రమించి పాదచారులకు,ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తే జరిమానాలు విధిస్తామని కమిషనర్ తెలిపారు...ఆక్రమణల తొలగింపు కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ మధు, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

# గోదావరిఖని: ఆర్టీసీ డిపోలో కార్తీకమాస వనభోజనాలు

రామగుండం డిసెంబర్ 2.(నిజం చెపుతాం) ఆర్టీసీ కార్మికుల్లో ఐక్యత పెంచడానికే .. వనభోజనాలుతెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.సి సజ్జనార్ ఆదేశాల మేరకు, రెండు దఫాలుగా... జరిగే కార్తీకమాస వన భోజన కార్యక్రమాల్లో భాగంగా, మొదటి దఫాగా.. డిపో మేనేజర్ ఎం. నాగభూషణం ఆధ్వర్యంలో.. తేదీ: ఒకటి 1.2 .2024 ఆదివారం రోజున, గోదావరిఖని డిపోలో కార్తీకమాస వనభోజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అదేవిధంగా రెండవ రోజు సోమవారం నాడు (రెండవ రోజు), వన భోజన కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. డిపోలోని ఉద్యోగులు, వారి జీవిత భాగస్వాములతో పాటు, వారి కుటుంబ సభ్యులు కూడా ..ఈ కార్యక్రమంలో పాల్గొని వనభోజనాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించి, అందులో భాగంగా.. గెలిచిన విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. మ్యూజికల్ చైర్ మహిళా విజేతలకు, బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ విభాగంలో జయప్రద రమాదేవి. పురుషుల విభాగంలో.. నాగేంద్ర, చంద్రయ్య, బాల్ బాస్కెట్ మహిళా విభాగంలో.. మాధవి, వనిత ,పురుషుల విభాగంలో.. ఎస్.కె సదజిసా .బి సమ్మయ్య. లెమన్ స్పూన్ మహిళా విభాగంలో.. రేణుక, సుమలత, పురుషుల విభాగంలో ..తిరుపతి, కె రాజిరెడ్డి ,డాన్స్ విభాగంలో.. అనుజ్ఞ, దివ్యలు విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎం. నాగభూషణం ,జీకే . గీతాకృష్ణ ఇంజనీ ర్, (మెకానికల్ ).ఎంప్లాయిస్ వెల్ఫేర్ బోర్డ్ సభ్యులు, పద్మావతి గౌడ్. జి ఆర్ రెడ్డి, కండక్టర్లు, డ్రైవర్లు మెకానికులు సెక్యూరిటీ విభాగం అధిక సంఖ్యలో మహిళ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# మృతిడి కుటుంబమును పరామర్శించిన మాజీ ఎంపీపీ వీరారెడ్డి

చెన్నారావు పేట్ రిపోర్టర్ డిసెంబర్ 2(నిజం చెపుతాము )చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన కేతిడి ఆదయ్య తన కుమారుడు కేతేడి మధు వరంగల్ నివాసంలో స్వర్గస్తులైనారు వారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి వీరి వెంట కేతిడి రవీందర్ రెడ్డి మరియు కేతిడి రాజిరెడ్డి అంబాల రవి చిలుపురి వీరస్వామి మెండే స్వామి అంబాల రంజిత్ మరియు మున్నూరు కాపు కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు





# ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి సింగరేణి కార్మికుల సొంతింటి కల నెరవేరుస్తాం

రామగుండం డిసెంబర్ 2.( నిజం చెపుతాం) ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ ప్రసాద్వరలోనే ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి సింగరేణి కార్మికుల సొంత ఇంటి కల, పెర్క్ మీద ఇన్కమ్ ట్యాక్స్ మాఫీ చేపిస్తాం.4 వ తేదీన, పెద్దపల్లి లో జరిగే (ముఖ్యమంత్రి) యువ వికాసం సభ కి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయండి. జీడీకే 11 ఇంక్లైన్ గెట్ మీటింగ్ లో తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ , ఐ ఎన్ టి యు సి, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు.స్థానిక ఆర్జీ-1 జీడీకే 11 ఇంక్లైన్ లో ఏర్పాటు చేసిన గెట్ మీటింగ్ కి ముఖ్య అతిథిగా హాజరైన, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ ఐ ఎన్ టి యు సి, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్మాట్లాడుతూ...సింగరేణి కార్మికుల చిరకాల వాంఛ ఐన, కార్మికుల సొంత ఇంటి కల, పెర్క్ మీద ఇన్కమ్ ట్యాక్స్ మాఫీ గురించి ప్రభుత్వ తో మాట్లాడటం జరిగిందని, త్వరలోనే ఆచరణ కాబోతుందని తెలిపారు.అంతే కాకుండా తెలంగాణ లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ముఖ్యంగా కార్మికుల కృషి వల్ల ఎన్నడూ లేని విధంగా సింగరేణి లో అత్యధిక ఉత్పత్తి, ఉత్పాదక, లాభాలు గడించిందని. ప్రభుత్వం కూడా సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని, ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే పెండింగ్ లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగుల వయోపరిమితి 35-40 ఏళ్ల పెంపు, రామగుండం లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్,800 మెగా వాట్ల పవర్ ప్లాంట్లు, ఒడిసా లో నైని ప్రాజెక్టు నిర్మాణం,స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ఏర్పాటు, కోటి రూపాయల ప్రమాద భీమా, స్థానికులకే 80 శాతం ఉద్యోగాలు, సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం, బీసీ లైజనింగ్ ఆఫీసర్ నియామకం వంటి అనేక కార్యక్రమాలు చెప్పటామని, సింగరేణి కార్మికులకు గతంలో కన్నా.. ఎక్కువ 796 కోట్లు లాభాలు ఇవ్వటం తో పాటు, ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు, శ్రీధర్ బాబు కృషి ఫలితంగా.. కాంట్రాక్టు కార్మికుల కి కూడా ..లాభాలలో నుండి 5,000 రూ. ఇప్పించామని. అలాగే భవిష్యత్ లో కూడా రామగుండం లో 1,000 క్వార్టర్లు తో గేటెడ్ కమ్యూనిటీని తరహా నిర్మాణాలు చేపడతామని హామీ ఇచ్చారు. సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి, ధర్మపురి గార్లు మాట్లాడుతూ ... ఏఐటీయూసీ గుర్తింపు సంఘం పూర్తి గా విఫలమైంది అని, ఒకప్పుడు పోరాటాలు చేసే నాయకులు ఉంటే ఇప్పుడు పైరవీల కోసం ఆరాటే పడే నాయకులు ఉన్నారని మొన్న జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో ఒక్క డిమాండ్ కూడా అగ్రిమెంట్ చేయకుండా.. సూచన ప్రాయంగా అంగీకరించారని తెలపటం సిగ్గు చేటని దుయ్యబట్టారు. జీడీకే 11 ఇంక్లైన్ వెల్ఫేర్ ఆఫీసర్ కార్మికులకు అందుబాటులో ఉండాలని




డిమాండ్ చేశారు. ఆర్జీ-1 వైస్ ప్రెసిడెంట్ సదానందం అధ్యక్షత న జరిగిన, ఈ కార్యక్రమంలో.. సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి ,ధర్మపురి, జనరల్ సెక్రటరీలు వంగ లక్ష్మిపతి గౌడ్, వికాస్ కుమార్ యాదవ్,జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి దాస్,నాయకులు లింగస్వామి , జాయింట్ జనరల్ సెక్రటరీ లు గడ్డం కృష్ణ, బత్తుల పోచయ్య, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ పోతరబోయిన సమ్మయ్య యాదవ్, సెంట్రల్ సెక్రటరీ లు మోసిన్,పుట్ట రమేష్, మంద రమేష్,బ్రాంచ్ సెక్రటరీలు గుండేటి శ్రీనివాస్,ఎదులాపురం శ్రీనివాస్ , పిట్ సెక్రటరీ గాదె సంపత్,అల్లావుద్దీన్, తాటి రాజయ్య, సంపత్,రామస్వామి, కుమారస్వామి, హేమంత్,రాకేష్, ఆంజనేయులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కళా ఉజ్వల పోస్టర్ ఆవిష్కరించిన రామగుండం ఎమ్మెల్యే



రామగుండం డిసెంబర్ 2. (నిజం చెపుతాం) రామగుండంలో శాస్త్రీయ నృత్య శిక్షణకు తోడ్పాటు అందిస్తా ఎమ్మెల్యేరామగుండం నియోజకవర్గ గోదావరిఖని 32వ, డివిజన్ కు సంబంధించిన, గుమ్మడి ఉజ్వల కూచిపూడి నృత్య కళాకారినిగా.. సెంట్రల్ యూనివర్సిటీ నుండి గోల్డ్ మెడల్ తీసుకున్నా, మొట్టమొదటి వ్యక్తిగా మన ప్రాంతంలో శాస్త్రీయ నృత్య శిక్షణ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందించాలనే మహోన్నత లక్ష్యంతో ఏర్పాటు చేసిన, కళా ఉజ్వల కార్యక్రమ పోస్టర్లు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆవిష్కరించిన అనంతరం, మాట్లాడుతూ... తప్పకుండా మన ప్రాంతంలో కూచిపూడి నృత్య శిక్షణ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని, ప్రభుత్వపరంగా, వ్యక్తిగతంగా అన్ని రకాలుగా సహాయ, సహకారాలు అందించి మన ప్రాంతంలో ప్రతి ఒక్క విద్యార్థి ని కూచిపూడి రంగంలో శిక్షణ పొందేలా ఉజ్వల పనిచేయాలని సూచించారు.అనంతరం శాస్త్రీయ నృత్య శిక్షకురాలు గుమ్మడి ఉజ్వల మాట్లాడుతూ... అడిగిన వెంటనే అండదండగా ఉంటానని హామీ ఇచ్చిన రాజ్ ఠాకూర్ సహకారంతో మన ప్రాంతంలో మట్టిలో ఉన్న మాణిక్యాలను వెలికి తీసే,విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా క్యాంపులు నిర్వహించి, శాస్త్రీయ నృత్యాన్ని ప్రతి ఒక్క గడపకు అందేలా ఈ ప్రాంత బిడ్డగా నా వంతు కృషి చేస్తానని తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ కి అభినందనలు. కృతజ్ఞతలు తెలియజేశారు.

# సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ (చంద్రన్న వర్గం) పార్టీ లోభూక్య. లక్ష్మణ్ చేరిక..

బయ్యారం:డిసెంబర్. 02. నిజం చెపుతాం )సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మాజీ నాయకులు భూక్య లక్ష్మణ్ ఈరోజు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో (చంద్రన్న వర్గం) పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె మదార్ మాట్లాడుతూ.. కామ్రేడ్ భూక్య లక్ష్మణ్ పార్టీలో గతంలో పూర్తి కాలం కార్యకర్తగా రైతు కూలి సంఘం మండల కార్యదర్శిగా పనిచేశారు. ఈ మధ్యకాలంలో అనివార్య కారణాల వలన పార్టీకి దూరంగా ఉండడం జరిగింది. మరల ఈ రోజున తిరిగి పార్టీలో చేరడం చాలాసంతోషదగ్గ విషయం. కనుక సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాజకీయ సిద్ధాంత వెలుగులో పనిచేస్తూ నమ్మిన సిద్ధాంతం కోసం ప్రతిఘటన ఉద్యమాలను ప్రజా పోరాటాలను ఈ జిల్లాలో నిర్వహిస్తుంది. ఈ ప్రజా పోరాటాలను చూసి జిల్లాలో అనేకమంది ఇతర పార్టీల నుండి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ (చంద్రన్న వర్గం) పార్టీలో చేరడం కోసం ముందుకొస్తున్నారు. భవిష్యత్తులో జిల్లాలో అనేక ప్రజా సమస్యలపై అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అందరం ఐక్యంగా కలిసికట్టుగా పనిచేసే పార్టీని బలోపేతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు సనప కొమ్మయ్య, ఎస్ కే బాబన్న, ఉపేందర్, నాయకులు భాస్కర్ రెడ్డి, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ అధ్యాపక మద్దతు కోరిన ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పోకల నాగయ్య

రామగుండం డిసెంబర్ 2. (నిజం చెపుతా%శీ%). గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో టిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సుద్దాల శ్రీనివాస్ అధ్యక్షతన, జరిగిన ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్ నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోకల నాగయ్య హాజరై, పాత్రికేయ స వా వే శం లో మాట్లాడుతూ... నేను ఉపాధ్యాయ అధ్యాపకుల నిరుద్యోగ పూర్తి మద్దతుతో ఎమ్మెల్సీ బరిలో నిలుస్తున్నానని, తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల పక్షాన పోరాడి సమస్యల పరిష్కారానికి మేమంతా కృషి చేశామని, గత 18 సంవత్సరాల నుండి పోరాడుతూ.. ఉన్నామని మన సమస్యల్ని మనమే పరిష్కరించుకునే విధంగా చట్టసభల్లో ప్రైవేటు అధ్యాపకు నుంచి, ఒకరిని పంపించారని ఆలోచనతోనే నన్ను ఈ బరిలో నిల్చబెట్టారని అందరూ ప్రైవేటు ఉపాధ్యాయ అధ్యాపక నిరుద్యోగులు అందరు కూడా నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, మద్దతు తెలిపాలని సమావేశంలో ప్రతి ఒక్కరిని పేరుపేరునా వేడుకుంటున్నాను. ఎన్రోల్మెంట్ అరక రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం ఇవ్వడం జరిగిందని, డిసెంబర్ 9 చివరి తేదీన ముగుస్తుందని, ఈ లోగా ఇంకా ఎన్రోల్మెంట్ చేయనివారు త్వరగా చేసుకొని రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఉపయోగించుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో టిఎల్ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతిరెడ్డి, జిల్లా అధ్యక్షులు సుద్దాల శ్రీనివాస్, టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్, తాయోద్దీన్, పావని శ్రీనివాస్, కేశవరెడ్డి, ఆర్ఎస్ మూర్తి, బాలరాజు, పత్తి రాజిరెడ్డి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.



# సిఎం పర్యటన సందర్భంగా.. కమిషనరేట్ పోలీస్ అధికారులతో సీపీ సమీక్షా సమావేశం

రామగుండం డిసెంబర్ 2. (నిజం చెపుతాం). అధికారులు సమన్వయంతో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, కార్యక్రమం సజావుగా జరిగేలా చూడాలి: పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్డిసెంబర్ 04 వ తేదిన, పెద్దపల్లి లో ముఖ్యమంత్రి పర్యటనలో ..ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, కార్యక్రమం సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, సీపీ పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ లో.. రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్, ఐజీ, అధ్యక్షతన రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి డీసీపీ, ఏసీపీ లు, సీఐ లు ఎస్ఐ లతో బందోబస్త్ ఏర్పాట్లు, పార్కింగ్ స్థలాలు, విఐపి లు వచ్చే మార్గాలు, ప్రవేశ మార్గాలు, సభకు వచ్చే ప్రజల రాకపోకల సౌకర్యం,ట్రాఫిక్ మార్గ దర్శకాల పై, ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రత్యేక ప్రాంతాలు గుర్తింపు అనుగుణంగా ఏర్పాట్లు, వివిధ శాఖల సమన్వయం, అత్యవసర పరిస్థితిలలో అంబులెన్స్, ఫైర్ సర్వీస్ గురించి, బందోబస్త్ విధులకు సంబందించిన డ్యూటీ చార్ట్ స్పష్టంగా కేటాయింపు, స్పెషల్ టీమ్ ల ఏర్పాట్లు తదితర అంశాలపై సమీక్షా సమావేశంలో అధికారులతో చర్చించి సలహాలు, సూచనలు, ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి డిసిపి చేతన ఐపిఎస్, మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ రమేష్, పెద్దపల్లి ఏసీపీ కృష్ణ, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, సిసిఎస్ ఏసీపీ వెంకటస్వామి, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, ఏ ఆర్ ఏసీపీ సుందర్ రావు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, సీఐ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.




# లక్ష్మీ గణపతి హెూమంలో పాల్గొన్న మనాలి ఠాకూర్

రామగుండం డిసెంబర్ 2. (నిజం చెపుతాం) రామగుండం నియోజకవర్గం అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న మన ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి, ఈ రామగుండం ప్రాంత ప్రజలకి సింగరేణి కార్మికులకి ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, సింగరేణి భాస్కర్ కిరణ్ ఆధ్వర్యంలో.. లక్ష్మీ గణపతి హెూమం నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో.. ముఖ్యఅతిథిగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, సతీమణి మనాలి పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ పూజ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భారీ ఎత్తున సింగరేణి కార్మికులతో పాటుగా.. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.









# ప్రభుత్వ ఆయుర్వేదిక్ కళాశాల సిబ్బందికి అవాహన సదస్సు

ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్2 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:జిల్లా బాలల పరిరక్షణ వారి ఆధ్వర్యంలో ఈ రోజున మల్లంపల్లిలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో మెడికల్ ఆఫీసర్స్కు, జిల్లాలోని యోగా టీచర్లకు ఏఎన్ఎమ్స్,మరియు ఆశా వర్కర్లకు, ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి సోషల్ వర్కర్ జ్యోతి, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ విక్రమ్ అండ్ పంచాయతీ సెక్రెటరీ రాజు, హాజరయ్యారు. జ్యోతి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో దత్తతపై అవగాహన కల్పించబడింది.ముఖ్యంగా సమాజం లో ఎంతో మంది వివాహం జరిగి చాలా సంవత్సరాలైనా కూడా సంతానం లేకుండా బాధపడుతున్నారని, కావున చట్ట బద్ధమైన ప్రక్రియ ద్వారానే దత్తత తీసుకోవాలని లేనిచో జైలు శిక్ష మరియు జరిమానా ఉంటాయని తెలిపారు.రక్తబ్బంబంధీకుల పిల్లాలనుబెవరైనా దత్తత తీసుకోవాలనుకుంటే తప్పకుండా రిలేటిక్ అడాప్షన్ ప్రక్రియ ద్వారా మాత్రమే దత్తత తీసుకోవాలని అప్పుడే దత్తత తీసుకున్న తల్లి తండ్రులకు మరియు ఆ బిడ్డకు చట్టపరమైన హక్కులు




వర్తిస్తాయని అన్నారు.దత్తత ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలు వివరిస్తూ మార్గదర్శకాలు అందించబడినవి.డైలీ హెల్ప్ లైన్ సూపర్వైజర్ విక్రమ్ మాట్లాడుతూ , బాల్యవివాహాలు చేయడం వల్ల పిల్లల జీవనానికి కలిగే అనర్థాల గురించి చర్చించబడింది. బాల్యవివాహాల నివారణ కోసం అందరూ కలిసి



చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం ప్రజల్లో చైతన్యాన్ని కలిగించి పిల్లల హక్కులను రక్షించే దిశగా పునరుద్ధరణ చర్యలకు నాంది పలికింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. ఆయుర్వేద డాక్టర్ ఏఎన్ఎం,ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు లో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**- మ్మెల్యే పాయంకి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు**

**- సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే పాయం.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 2 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు గుట్ట మల్లారం హనుమాన్ ఫంక్షన్ హాల్ లో మణుగూరు మండల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పిరినకి నవీన్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవ సంబరాలకు ముఖ్య అతిథిగా విచ్చేసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వరు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిందని పూర్తయిన సందర్భంగా విజయోత్సవాలను ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించుకుంటున్నామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులందరికీ 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఏకైక పార్టీ మన కాంగ్రెస్ పార్టీ అని, మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్లకు ఉచిత కరెంటు, గ్యాస్ సబ్సిడీ,కింటా సన్న ధాన్యానికి 500



రూపాయల బోనస్, మరి కొన్ని రోజులలో ఫ్యామిలీ కార్డు ఇలా అనేక పథకాలు ప్రజలకు అందజేస్తూ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రివర్యులు భట్టి విక్రమార్క పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని , నేను ఎమ్మెల్యేగా అయినా సంవత్సరకాలంలోనే పినపాక నియోజకవర్గంలో ఏడు మండలాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేశానని నియోజకవర్గ ప్రజల అండదండలతో పినపాక నియోజకవర్గన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజవర్గంగా తీర్చిదిద్దుతానని నియోజకవర్గంలో అనేక గ్రామాలలో ప్రజల సమక్షంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశాలు పెట్టి ప్రజల కష్టనష్టాలను తెలుసుకొని ప్రజల సమక్షంలోనే సమస్యలను పరిష్కరించామని,కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు



అహర్నిశలు కష్టపడిన న కుటుంబంలో ఒకరైన కాంగ్రెస్ పార్టీ నాయకులను, మహిళ నాయకులు, కార్యకర్తలను కాపాడుకుంటానని తెలియజేశారు అనంతరం పార్టీ నాయకులకు, మహిళా నాయకులకు కార్యకర్తలకు భోజనాన్ని వడ్డించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి మణుగూరు మండల నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు నియోజకవర్గ సెక్రటరీ వీరం సుధాకర్ రెడ్డి మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినకి నవీన్ మణుగూరు టౌన్ అధ్యక్షులు శివ సైదులు సింగరేణి ఐఎన్టీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షులు కృష్ణం రాజు బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# స్కాలర్స్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో చోటు దక్కించుకున్న బ్రిలియంట్ విద్యాసంస్థ, విద్యార్థులు




భద్రాచలం డిసెంబర్ 2 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:వరల్డ్ ఎన్విరాన్మెంటల్ ఆర్గనైజేషన్ వారు దేశ వ్యాప్తంగా ఎన్విరాన్మెంటల్ పై నిర్వహించిన సర్వేలో దేశవ్యాప్తంగా వెయ్యిమంది విద్యార్థులను పలు సంస్థలను ఎంపిక చేయడం జరిగింది అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి స్కాలర్స్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో బ్రిలియంట్ విద్యాసంస్థ మరియు విద్యార్థులు ఎంపికయినారు.డాక్టర్ అమృత రావు ఎడ్యుకేషన్ సొసైటీ మరియు మెంటరాక్స్ ఎవర్ గ్రీన్ ఒలివ్స్ వారు సంయుక్త ఆధ్వర్యంలో నిన్న హైద్రాబాద్ డాక్టర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆడిటోరియం లో ఆదివారం వరల్డ్ ఆర్గనైజేషన్ వారి నిర్వహించిన వరల్డ్ ఎన్విరాన్మెంటల్ అవగాహన సదస్సులో భాగంగా అట్టి విద్యార్థులకు హెూవర్ టెక్ ఫౌండర్ మరియు సి ఈ ఓ డాక్టర్ :మునీష్ జిందాల్, చేతుల మీదుగా బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్: బి.ఎన్ ఆర్ మరియు విద్యార్థులు,టీ.రాజ్ దీప్ రెడ్డి, ఎం.చరణ్ తేజ, జి .శాలిని, జి.జ్యోతిర్మయి , ఓ.శ్రావ్య లు ఈ అవార్డులను అందుకున్నారు. ఇలాంటి అవార్డులు పిల్లలో సమాజం పట్ల పర్యావరణం పట్ల స్థూల దృక్పథంను కలిగి ఉంటారని ,వారిలో మనో సామర్థ్యాలను పెంపొందించే విధంగా ఉపయోగపడతాయని తెలియజేశారు.ఈ అవార్డులను అందుకున్న విద్యార్థులకు తోటి విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలిపారు.

# మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో విస్తృత తనిఖీలు

**-ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 2 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం మావోయిస్టు వారోత్సవాలు,ములుగు లో ఏడుగురు మావోయిస్టుల ఎన్కౌంటర్ నేపథ్యంలో ఈ. బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రాజ్ కుమార్ తన సిబ్బందితో పాటు టిఎస్ఎస్పీ సిబ్బందితో కలిసి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఈ. బయ్యారం ఎక్స్ రోడ్డు వద్ద, మల్లారం, జానంపేట, దుగినెపల్లి, పలు ప్రాంతాలలో సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. వ్యక్తుల వివరాలు తెలుసుకుంటూ వారి వెంట ఉన్న వస్తువులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు, ఆర్ఓపి, ఏరియా డామినేషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. తమ నివాస ప్రాంతాల్లో ఎవరైన కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించినట్లయితే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.మండలంలో ఉన్న అటవీ గ్రామాల నుండి ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తూ ఉన్నామని అనుమానిత వ్యక్తులు ఎవరైనా గిరిజన గూడెల్లోకి వస్తే ఆశ్రమం కల్పించొదని సూచించారు. గోదావరి పరీవాహక ప్రాంతమైన ఫెర్రీ పాయింట్స్ వద్ద కట్టుదిట్టమైన నిఘాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు.



# పశువైద్య శిబిరానికి హాజరై.సమీక్షించిన ఎమ్మెల్యేతెల్లం



భద్రాచలం డిసెంబర్ 2 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దుమ్ముగూడెంమండలం తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం, పశు సంవర్ధక శాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారి సహకారంతో వీ వీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం వారి నేతృత్వంలోజాతీయ సేవా పథకము క్రింద 7 రోజుల ప్రత్యేక పశువైద్య సిబిరాలలో భాగంగా నేడు దుమ్మగూడెం మండలం, బండిరేవు గ్రామంలో నిర్వహిస్తున్న వైద్యశిబిరాన్ని పరిశీలించి వైద్యులతో మాట్లాడి దిశానిర్దేశం చేసిననియోజకవర్గశాసనసభ్యులుతెల్లం వెంకటరావు,ఈ పశు వైద్యా శిబిరంలోస్థానిక మండల సంబధిత అధికారులు,మండల నాయకులు, పశువైద్యకళాశాల వైద్యులు, విద్యార్థులు, శిక్షకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్య వైఖరికి నినాదాలతో నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులు

**- స్పష్టమైన హామీ వచ్చేవరకు ఇక్కడి నుంచి కదిలేదే లేదంటూ, కార్యాలయం ఎదుట బైఠాయించారు.**

బోనకల్. డిసెంబర్ 2. నిజం చెపుతాం:ఖమ్మం బస్టాండ్ నుంచి మండల పరిధిలోని గార్లపాడు గ్రామం వరకు వస్తున్న ఆర్టిసి బస్సును,అదేవిధంగా ఖమ్మం బస్టాండ్ నుంచి చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామం వరకు వస్తున్న ఆర్టీసీ బస్సును మండల పరిధిలోని గోవిందాపురం(ఎల్) గ్రామం వరకు పొడిగించాలని నవంబర్ 25వ తేదీన నిర్వహించిన ప్రజావాణిలో సంబంధిత అధికారులకు మండల సిపిఎం పార్టీ నాయకులు వినతి పత్రం అందించారు.నాడు ప్రజా వాణిలో వినతిపత్రం స్వీకరించిన తహసిల్దార్ పున్నం చందర్,ఎంపీడీవో రురావత్ రమాదేవి లు సమస్యను ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారని కానీ, వారం రోజులు గడిచిన అధికారులు సమస్య పరిష్కారం చేయలేదంటూ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలసి ఆందోళన నిర్వహించారు. అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నినాదాలతో



నిరసన వ్యక్తం చేస్తూ తమకు స్పష్టమైన హామీ వచ్చేవరకు ఇక్కడి నుంచి కదిలేదే లేదంటూ, విద్యార్థులు కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఈ విషయాన్ని ప్రజావాణి అధికారులు డిపో ఆర్ ఎం దృష్టికి తీసుకువెళ్లగా వారు త్వరలో బస్ సర్వీసును గోవిందాపురం(ఎల్ )వరకు



పొడిగిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్,జిల్లా పార్టీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, గూగులోతు నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి ఐటీడీఏ ముందు ధర్నా

**- ఏపీవో కి వినతి పత్రం**

**- జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య డిమాండ్**




భద్రాచలం డిసెంబర్ 2 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం ముందు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ధర్నా అనంతరం ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ చర్ల మండలం కలివేరు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రజబల్లి కాలనీ చెందిన ఆదివాసిలు గత 40 సంవత్సరాల నుండి పోడు వ్యవసాయం చేసుకుంటున్న వారికి ఆటవి హక్కుల గుర్తింపు చట్టం 2006 ప్రకారం హక్కు పత్రాలు 58 కుటుంబాలకు ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా ఏపీవో తో మాట్లాడడం జరిగింది అనంతరం ఏపీవో మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తానని వారందరికీ పట్టాలు ఇచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు, అదేవిధంగా జిల్లా కార్యదర్శి పుల్లయ్య మాట్లాడుతూ రజబల్లి కాలనీ ఆదివాసీలు గత సోమవారం ప్రజాదర్బార్లో గ్రామానికి మిషన్ భగీరథ పైప్ లైన్ ద్వారా మంచినీళ్లు అందించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది అయినప్పటికీ ఇప్పటివరకు పరిష్కారం కాలేదు వెంటనే పరిష్కరించాలని కోరగా సంబంధిత అధికారులను పిలిచి వారితో మాట్లాడడం జరిగింది ఆ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని ఏపీవో హామీ ఇచ్చారు,అదేవిధంగా ఆళ్ళపల్లి మండలం పెద్ద వెంకటాపురం గ్రామానికి చెందిన వలస ఆదివాసీలకు పట్టాలు ఇవ్వాలని,48 కుటుంబాలు గత 30 సంవత్సరాల నుండి సాగు చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు పట్టాలు రాలేదని అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి కుంజా శ్రీను, పోడు సాగుదారులు, మడకం సీతయ్య, మడకం నాగేష్, యసం చిన్నబి, నూప మల్లయ్య , ఇరప ముత్తయ్య, కారంసింగమ్మ ,మడకం ఉంగమ్మ ,సున్నం సమ్మక్క, కనితి జోగయ్య ,మడకంవీరయ్య ,బీరప్పగుట్టయ్య , ఉయక గీత, ముక్కోటి సురేష్ ,మడి అనిల్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# పంట కాలువ పరిశీలించిన సిపిఐ సిపిఎం బృందం

**-సమస్యను పరిష్కరించాలని ప్రజావాణిలో కోరిన నాయకులు.**

బోనకల్: డిసెంబర్ 2. నిజం చెపుతా%శీ%:రాపల్లి, గన్నవరం గ్రామాల రైతుల మాగాణి భూములలోని పంట కాలువను సిపిఐ, సిపిఎం బృందం సోమవారం పరిశీలించారు. ఆయా రైతులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ సిపిఎం మండల కార్యదర్శులు ఆనందరావు కిలారి సురేష్ లు మాట్లాడుతూ..రాపల్లి, గన్నవరం గ్రామాల రైతులు పంటల సాగుకు ప్రధాన కారణమైన వైరా ఆయకట్టుకు చెందిన తుమ్మల చెరువు బంధం కాలువ ముఖ్యమైనది అన్నారు. కానీ గత కొంత కాలంగా ఈ కాలువ ఏటువంటి మరమ్మత్తులకు నోచుకో పోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలువ మొత్తం వివిధ రకాల జాతి గడ్డితో నిండిపోయి పూడికతీత లేకపోవడంతో అధ్వాన పరిస్థితికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో సుమారు 300 ఎకరాల పంట భూములకు నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఇరు గ్రామాల రైతుల ఉపయోగపడే పంట కాలువకు సిమెంటుతో శాశ్వత మరమ్మత్తులు చేసి ఆదుకోవాలని పై సమస్యలతో కూడిన వెళితే పత్రాన్ని ప్రజావాణిలో ప్రత్యేక అధికారులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము కుమార్, సిపిఐ సిపిఎం నాయకులు ఆకెన పవన్, గుగులోతు నరేష్, నల్లమల నాగేశ్వరరావు, ఏనుగు రవికుమార్, కుడుముల కృష్ణారెడ్డి, ఎర్రమల శ్రీనివాస్ రెడ్డి, గుంపుల జయరాజు, ఇరుగు బాబు, ఏనుగు చిన్నబ్బాయి, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# శాంతి నిలయంలో మేడ సంగీత. జన్మదిన వేడుకలు





బోనకల్, డిసెంబర్ 2, నిజం చెపుతా%శీ%: మండల కేంద్రంలో స్థానిక శాంతి నిలయం నందు మోటమర్రి గ్రామానికి చెందిన మేడా రామారావు, కృష్ణవేణి, ల ప్రథమ కుమార్తె మేడ సంగీత జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.శాంతి నిలయంలోని అనాథ దివ్యాంగులకు అన్నదానం నిర్వహించి కేక్ కట్ చేసి. పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేడ వారి కుటుంబ సభ్యులు రామారావు, కృష్ణవేణి మాట్లాడుతూ. జీవితం చాలా చిన్నదని, ఉన్నంతకాలం సమాజం పట్ల బాధ్యత, సేవా గుణం, మానవత్వంతో జీవించడానికి ప్రయత్నం చేయాలని సూచించారు. అనంతరం శాంతి నిలయం నిర్వాహకురాలు సిస్టర్ బిజిలీ మాట్లాడుతూ. తన పుట్టినరోజు వేడుకలను శాంతి నిలయం నందు జరుపుకోవడం అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరు మానవత్వంతో ఆలోచించి శాంతి నిలయంలో ఉన్న ధివ్యంగులకు చేయుత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు మెడ సత్యనారాయణ, మేడం మల్లేశ్వరి, మేడ సునీత మాజీ సర్పంచ్ కేతినేని ఇందు, కేతినేని హైమావతి, తాళ్లూరి సాయి, చింతల గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు

# హలో మాల చలో హైదరాబాద్ సింహ గర్జన బహిరంగ సభ సక్సెస్ వేడుకలు



భద్రాచలం డిసెంబర్ 2 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన మాలల సింహ గర్జన కి తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల నుంచి అత్యధిక సంఖ్యలో తరలివచ్చి సింహ గర్జన మీటింగ్ ను గర్జించే విధంగా విజయవంతం చేసిన సందర్భంగా భద్రాచలం మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ లో టపాసులు కాల్చి జై భీమ్ జై మాల మాలల ఐక్యత వర్ధిల్లాలి అని రాజ్యాంగం వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాల సంఘం జేఏసీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాలలు అందరినీ చైతన్యవంతులుగా మార్చి ఇంత గొప్ప మీటింగ్ ను పెట్టిన డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ వారి వెన్నంటే ఉంటూ వారికి అన్ని రకాలుగా సహాయపడుతూ మాలల సింహ గర్జన మీటింగును విజయవంతం చేసిన మాల సంఘాల రాష్ట్ర నాయకులకు కూడా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొలమూరి బసవరాజు, చింతూరు డివిజన్ అధ్యక్షులు దేగల వంశీ భద్రాచలం పట్టణ అధ్యక్షులు దేగల శివ, దళిత నాయకులు ఏవి రావు, ఎటపాక మండల అధ్యక్షుడు పద్మారావు, పొలమురి శైలజ రాజ్, ప్రసాద్, ప్రేమ్ చంద్, మోత్కూరు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఐ టి సి పి ఎస్ పి డి ప్రాంగణంలో భారీగా అక్రమ ఇసుక నిలువలు

భద్రాచలం డిసెంబర్ 2 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి జిల్లా బూర్గంపాడు మండలం సారపాక ఐ టి సి పి ఎస్ పి డి ప్రాజెక్టు గేట్ ఎదురుగా ఎస్బిఐ ప్రక్కనగల ఐటిసి వారి లారీ యార్డ్ లో గల ఖాళీ స్థలమునందు భారీగా ఇసుక నిల్వలు (15 నుండి 20 లారీల ఇసుక) గుర్తించిన రెవెన్యూ సిబ్బంది.వెంటనే స్థానిక తాసిల్దార్ ఆదేశాల మేరకు ముగ్గు పోసి ఇసుక మొత్తాన్ని సీజ్ చేసిన డి టి రామ్ నరేష్, ఆర్ఐ ముత్తయ్య మరియు రెవెన్యూ సిబ్బంది. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ రామ్ నరేష్ మాట్లాడుతూ ఎవరైనా సరే ఎక్కడైనా ఇటువంటి ఇసుక నిల్వలు ఉంచినట్లయితే పూర్తి సమాచారం మాకు అందించాలని సమాచారం అందిన వెంటనే సంబంధిత మండల తాసిల్దార్ అధికారికి తెలియజేస్తూ వారి ఆదేశాల మేరకు అది అక్రమ నిల్వలు అని గుర్తిస్తే వెంటనే వాటిని తప్పక సీజ్ చేస్తామని, వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు, అసలు ఈ లారీ యార్డు స్థలము నందు ఇంతటి భారీ ఇసుక నిల్వలు ఎందుకు ఉంచారని, వీటిని ఎవరు ప్రోత్సహిస్తున్నారని ఈ ఇసుక ఎక్కడికి రవాణా అవుతుందని పూర్తిస్థాయిలో




విచారణ చేపట్టి తప్పక వివరాలు పై అధికారులకు మండల ప్రజలకు తెలియజేసి వారిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## చిల్కానగర్ డివిజన్లోని దర్గాలో ఉర్స్ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్ డిసెంబర్ 2(నిజం చెబుతాం)చిల్కానగర్ డివిజన్లోని హజరత్ బదిరుద్దీన్ అహ్మద్ కబూల్ మదర్, హజరత్ జిందా షా మదర్ దర్గాలో ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉర్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ప్రత్యేక ప్రార్థనలు ఊరేగింపులో పాల్గొన్నారు అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ బాబా ఆశీస్సులు అందరి పై ఉండాలని చిల్కానగర్ డివిజన్ ప్రజలు ఎల్లప్పుడూ సుఖశాంతులతో ఉండే విధంగా ఆ బాబా ఆశీస్సులు చిల్కానగర్ డివిజన్ ప్రజలపై ఉండాలని అన్నారుకార్యక్రమంలో బి ఆర్ యస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు మహమూద్, అశోక్ చారి ,ఎండీ షఫీ, ఎండీ గౌస్, నర్సింగరావు , హమీద్ , శ్యామ్, మొదలగువారు పాల్గొన్నారు

## ఆరు గ్యారెంటీ లు 66 మోసాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 2( నిజం చెబుతాం)ఆరు గ్యారెంటీలు 66 మోసాలతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు. ఈ సందర్భంగా ఉప్పల్ చౌరస్తాలో సోమవారం భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ , ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ,బీజేపీ మహిళ మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా శిల్పా రెడ్డి , రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి , మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్ , షామీర్పేట ధర్మారెడ్డి రావుల బాలకృష్ణ గౌడ్ , ఏసూరి యాదగిరి , మర్నేని ఫణిందర్, రేవెల్లి రాజు, తీగ విట్టల్ రావు, వర్కల రాజేందర్ గౌడ్, గౌరిగే వెంకటేష్ బసవరాజ్, తాళ్ల శ్రీనివాస్ గౌడ్, ఫకీర్ నర్సిరెడ్డి, ఉప్పు శంకర్ గుప్తా, నర్సింహా, ఈదులకంటి నవీన్ గౌడ్ ,గౌరిగి శ్రీకాంత్, రావుల అఖిలేష్ గౌడ్, పరశురాం, మేనక, అనిత కాయ సత్యనారాయణ, ఉప్పల్ హిల్స్ యువత తదితర నాయకులు పాల్గొనడం జరిగింది,

## పశు వైద్య శిభిరాలతో పాడి రైతులకు మేలు జరుగుతుంది

### - బీబి పేట్ మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి పటేల్



సంగా రెడ్డి. నారాయణ ఖేడ్ ప్రతినిధి తుక్కా రెడ్డి డిసెంబర్ 02 (నిజం చెపుతాం )పశు పోశకులు పశువైద్య శిభీరాలను సద్వినియోగం చేసూకోని తమ పశువులలో ఉన్న ధీర్గకాళిక వ్యాధులు.ఇతర సమస్యలు ఉన్నా శిభిరాలలో చికిత్స చేయించు కోవాలని బీబిపేట్ గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి పటేల్ అన్నారు. సోమవారం నాడు జిల్లా పశు ఘణాభివృద్ధి సంస్థ మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు వైద్యశిభిరంలో ఆయన పాల్గొన్నారు.. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు పాడి పశువుల పెంపకము పోషణ తో పాటు వాటి ఆరోగ్యం చూడాలని సకాలంలో ఎదకు వచ్చి చుడి కడితేనే రైతుకు లాభం ఉంటుంది అని అన్నారు.ఈ సందర్బంగా మండల పశువైద్యురాలు డా గీతా పశువులకు గర్భస్థపరీక్షలు చేసి తగిన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర సూపర్ వైజర్ తుక్కారెడ్డి. జే వి ఓ జగదీష్. ఓ ఏస్ నారాయణ. గోపాల మిత్రలు శ్రీనివాస్. సాయిలు. సంతోష్. పాడి రైతులు పాల్గొన్నారు.

## శ్రీ మహంకాళి రామ్ మందిర్ దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం



### - హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 2( నిజం చెబుతాం)హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 1 లోని శ్రీ మహంకాళి రామ మందిర్ దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సోమవారం జరిగింది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ గా బాబు రావు గారు, సభ్యులుగా విపిన్ అగర్వాల్ ,రఘు సింగమనేని , మల్లాది రమాకాంత్ రెడ్డి ,అమర వాణి మేక ,ధర్మ రాజు ,రాఘవేంద్ర ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ప్రణీత్ గారు ,ఈఓ వెంకన్న ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి గారు,బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి ,డివిజన్ అధ్యక్షులు విజయ్ ,కంది శ్రవణ్ రెడ్డి ,ధర్మేందర్ నాయక్ ,రాజన్న ,ఉపేందర్ రెడ్డి ,రాం ,నర్సింగ్ రావు ,జావీద్ ,సాయి ,టీంకు ,లక్ష్మి నారాయణ ,రాహుల్ ,విజయ్ భాస్కర్ ,మహేందర్ ,యాదగిరి ,విసు ,పాల్గొన్నారు

# సోమవారం టీజీఎంసీ అధికారుల తనిఖీలు,నకిలీ వైద్యుడు గుట్టురట్టు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 2(నిజం చెబుతాం)హైదరాబాద్ రామంతాపూర్ లో రిజిస్టర్డ్ వైద్యుడి పేరు మీద చికిత్స చేస్తున్న నకిలీ వైద్యుడి గుట్టురట్టు చేసిన తెలంగాణ మెడికల్ కౌన్సిల్ డాక్టరు గా పేర్కొని ప్రెస్క్రిప్షన్ రాస్తూ టీజీఎంసీ అధికారులకు పట్టుబడ్డ రామంతాపూర్ ఆర్.ఎం.పి / పీఎంపీ అసోసియేషన్ అధ్యక్షుడు యాదగిరి డిస్టిల్ వాటర్ నే మందుగా పేర్కొంటూ ఇంజెక్షన్స్ ఇస్తున్న నకిలీ వైద్యుడు యాదగిరి ఉప్పల్ లోని బీరప్పాగూడ లో అంజలి క్లినిక్ లో డాక్టరు అని పేర్కొంటూ చిన్న పిల్లలకు సైతం స్టేరోయిడ్స్, ఆంటీ బయోటిక్ సిరప్స్ ఇస్తున్న నకిలీ వైద్యుడు బి.శ్రీను అంజలి క్లినిక్ లో వందల సంఖ్యలో నొప్పి నివారణ ఇంజక్షన్స్, ఆంటీ బయోటిక్ సిరప్స్ స్వాదీనం.మెడికల్ స్టోర్ లైసెన్స్ లేకున్నా నకిలీ వైద్యులకు , అనుమతి లేని క్లినిక్ లకు మందులు సప్లై చేస్తున్న బోడుప్పల్ లోని మెడికల్ ఏజెన్సీలు తెలంగాణ డ్రగ్ కంట్రోల్ కమీషనర్ కమలహాసన్ రెడ్డి కి వెంటనే ఫిర్యాదు చేసిన డా నరేష్ కుమార్ బీరప్పాగుడా లో అనుమతి లేని మరో దయాగ్నోస్టిక్ సెంటర్ నిర్వాహకులు అయిన ల్యాబ్ టెక్నీషియన్స్ పైన కూడా కేసు నమోదు. తెలంగాణా వైద్య మండలి అధికారులు నకిలీ వైద్యులు అయిన ఆర్ఎంపి / పీఎంపీ సెంటర్స్, అనుమతి లేని దయాగ్నోస్టిక్ సెంటర్స్ పైన తనిఖీల వేగం పెంచారుహైదరాబాద్ మహా నగరం లో కూడా నకిలీ వైద్యులు గల్లీ గల్లీ కి శంకర్ దాదా లు ఎక్కువై పోయారుతెలంగాణ మెడికల్ కౌన్సిల్ కి వచ్చిన ఫిర్యాదుల మేరకు కౌన్సిల్ మెంబెర్స్, పి ఆర్ కమిటీ చైర్మన్ డా నరేష్ కుమార్, సి పి డి కమిటీ చైర్మన్ డా ప్రతిభ లక్ష్మి, హెచ్ ఆర్ డి ఏ రాష్ట్ర నాయకులు డా బి. వంశీ కృష్ణ లు హైదరాబాద్ లోని ఉప్పల్ దగ్గర లో ఉండే రామంతాపూర్, బీరప్ప గూడ ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. 1.రామంతాపూర్ నెహ్రూ నగర్ ప్రాంతంలో ఎస్ వి ఎల్ క్లినిక్, డా నర్సింహా చారి, ఎం బి బి ఎస్ పేరు మీద అనుమతి తీస్కొని నకిలీ వైద్యుడు ఆవంచ సురేష్ మాత్రమే రోజూ ఉంటూ తానే డాక్టరు గా చెప్పుకుంటూ మేనేజింగ్ డైరెక్టర్ హోదాలో వైద్య పరంగా ఎటువంటి విదర్వత లేకుండా చికిత్స చేస్తున్నట్టు అధికారులు




గుర్తించారు, డా నర్సింహా చారి కి నోటీసు ఇవ్వడం తో పాటు నకిలీ వైద్యుడు ఆవంచ సురేష్ పై కేసు నమోదు చేయనున్నారు. 2.అదే ప్రాంతంలో శ్రీ బాలాజీ ఫస్ట్ ఎయిడ్ నిర్వాహకుడు తురగా నాగేశ్వర్ రావ్ నొప్పి నివారణ ఇంజెక్షన్స్, ఇతర షెడ్యూల్ హెచ్ మందులు చట్ట విరుద్ధంగా ఆశాస్త్రీయంగా పేషెంట్లకి ఇస్తున్నట్లు గుర్తించి కేసు నమోదు చేయనున్నారు. 3.రామంతాపూర్ లోని రామ్ రెడ్డి నగర్ లో రామంతాపూర్ ఆర్ఎంపి అసోసియేషన్ ప్రెసిడెంట్, ఉషోదయ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకుడు యాదగిరి డాక్టరు అని పేర్కొంటూ, ప్రెస్క్రిప్షన్స్ రాస్తూ చట్ట విరుద్ధంగా మందులు రాయడం తో పాటు డిస్టిల్ వాటర్ వయల్స్ ని వందల సంఖ్యలో నిల్వవుంచి వాటినే సూది మందులాగ ఇస్తున్నట్లు అధికారులు గుర్తించారు, వాటితో పాటు ఆంటిబయోటిక్ ఇంజెక్షన్స్, స్టేరాయిడ్ ఇంజెక్షన్స్ పేషెంట్స్ కి వాడుతున్నట్టు తగు ఆధారాలు సేకరించారు. 4.ఉప్పల్ ప్రాంతంలో బీరప్ప గూడా వద్ద నకిలీ వైద్యుడు బి. శ్రీను డాక్టర్ అని పేర్కొంటూ




మందుల ప్రెస్క్రిప్షన్ రాయడం తో వందల సంఖ్య లో నొప్పి నివారణ ఆంపుల్స్, పిల్లలకి వాడే ఆంటిబయోటిక్స్ సిరప్ లు, స్టేరాయిడ్ వయల్స్ డ్రగ్ కంట్రోల్ అథారిటీ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా వి ఐ ఈ ఈ ఎల్ ఏ సి గ్రూప్ హెల్త్ కేర్ ఏజెన్సీ, బోడుప్పల్ నుండి చట్ట విరుద్ధంగా తీసుకోచ్చి నిల్వ ఉంచి వాడుతున్నట్టు గుర్తించామని సదరు మెడికల్ ఏజెన్సీ పైన డ్రగ్ కంట్రోల్ కమీషనర్ కమల్ హాసన్ రెడ్డి కి వెంటనే ఫిర్యాదు చేశామని వారు కూడా సత్వరమే స్పందించారని డా నరేష్ కుమార్ తెలియ చేసారు

# మాజీ ఎమ్మెల్యే అక్రమ అరెస్ట్...

నారాయణఖేడ్ నిజాంపేట్ ప్రతినిధి డిసెంబర్ 02(నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజకవర్గంలోని గురుకుల హాస్టల్లలో పిల్లలకు పెడుతున్న భోజనంలో పురుగులు మరియు నాణ్యతయుతంగా పెట్టడం వల్ల హాస్టల్లో ఫుడ్ పాయిజన్ అయి పిల్లలు అనారోగ్యానికి గురవడమే కాకుండా చాలామంది మృత్యువాత పడుతున్నారు దీనికి నిరసిస్తూ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి నారాయణఖేడ్ లోని గురుకుల పాఠశాలను సందర్శించడానికి వెళ్తే అక్కడికి వెళ్లకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో అక్రమంగా అరెస్టు చేయించి నారాయణఖేడ్లోని పోలీస్ స్టేషన్ కు తరలించారు..మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నారాయణఖేడ్ నియోజకవర్గం లో అనేక గురుకుల పాఠశాలలు నూతనంగా కనిపించి వాటిలో నాణ్యమైన విద్య నాణ్యమైన భోజనం అందించామని గుర్తు చేశారు. ఈ చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా గురుకులాలు నిర్మించకపోగా మొత్తం గురుకుల వ్యవస్థని భ్రష్టు పట్టించింది అని ఆ పాఠశాలలో నాణ్యమైన విద్య భోజనం లేక విద్యార్థులు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు.దీన్ని ప్రశ్నించినందుకు వాటిని సందర్శించేందుకు వెళ్లినందుకు మమ్మల్ని అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించాలని మీరు అక్రమంగా అరెస్టు చేసినంత మాత్రాన మా పోరాటం ఆగదని విద్యార్థులకు నాణ్యమైన విద్య భోజనం అందించే వరకు ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని నిలదీస్తామని మాజీ ఎమ్మెల్యే గారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఖేడ్ తాజా మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేష్, విఠల్ రావు పటేల్, మున్సిపల్ మాజీ చైర్మన్ నజీబ్ వైస్ చైర్మన్ పరశురాం, కౌన్సిలర్లు అభిషేక్ షట్కార్, విటల్, మండల పార్టీ ఉపఅధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్,మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ సర్పంచ్ సంగప్ప, నాయకులు మల్గొండ, సిద్ధు, అశోక్ రెడ్డి, కిరణ్ రావు పాటిల్, ప్రశాంత్ సాగర్, మహేందర్ గౌడ్, చింటూ నరేష్, సంతోష్




కురుమ, శంకర్ నాయక్, సర్దార్ నాయక్, తదితరులు ఉన్నారు.

# తెలంగాణ భవన్ లో మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి కి ఆత్మీయ సన్మానం...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 2 (నిజం చెబుతాం)తెలంగాణ అంటే అందరికి గుర్తుకు వచ్చే పేరు కేసీఆర్, బీఆర్ఎస్ అంటే అందరికి గుర్తుకొచ్చే పేరు కేసీఆర్ తెలంగాణ భవన్ అంటే అందరికి గుర్తుకొచ్చే పేరు శ్రీనివాస్ రెడ్డి జలదృశ్యం టు తెలంగాణ భవన్ కేసీఆర్ పార్టీ పెట్టిన మూడవ రోజు శ్రీనివాస్ రెడ్డి, అయిన సోదరుడు రాంమోహన్ రెడ్డి వచ్చారు పార్టీ పెట్టిన మూడవ రోజు నుంచి ఇప్పటి వరకు ఆయన ఎంతో సేవ చేసారు 25 ఏండ్ల నుంచి చూస్తున్నాను అయనలో ఎప్పుడు కోపం చూడలేదు1969 లో వెటర్నరీ కాలేజీ అధ్యక్షుడు గా పని చేసారు,తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలని బలంగా ఆయనలో ఉంది కాబట్టి బీఆర్ఎస్ లో పని చేసారుకేసీఆర్ చెప్పింది తు. చ తప్పక అమలు పర్చారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం కోసం కేసీఆర్ ఎంతో కష్టపడ్డారు, ఆ కష్టాన్ని కళ్లారా శ్రీనివాస్ రెడ్డి చూసారు కేసీఆర్ పోరాటాన్ని, త్యాగాన్ని, విజయాలను, కామన్ మినిమం ప్రోగ్రాములో పెట్టడం, ఇలా ఎన్నో విషయాలను ఆయన చూసారు 2001 పార్టీ పెట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు అనుభవాలతో ఒక పుస్తకం రాయలని కోరుకుంటున్నాం,పుస్తకాన్ని ఇక్కడ ఆవిష్కరిద్దామా, ఆమెరికాలో ఆవిష్కరిద్దామా అనేది నిర్ణయించుకుందాం లోకల్ బాడీ ఎలక్షన్స్ అప్పుడు శ్రీనివాస్ రెడ్డి తయారు చేసిన బి ఫామ్ ల మీద కెసిఆర్ సంతకం పెట్టే వారు, శ్రీనివాస్ రెడ్డి వెళ్లిపోతుంటే కేసీఆర్




చాలా బాధపడ్డారు, కేసీఆర్ సన్మానం చేయమని చెప్పారు,ఇది శ్రీనివాస్ రెడ్డికి సన్మానం కాదు పార్టీ కార్యకర్తలు అందరికి సన్మానం, శ్రీనివాస్ రెడ్డి ఖచ్చితంగా పుస్తకం రాయాలి రావుల చంద్రశేఖర్ రెడ్డి భవన్ కి దొరకడం అదృష్టంగా భావిస్తున్నాం కరోనా టైం లో కూడా ప్రతి రోజు తెలంగాణ భవన్ కి వచ్చారు,పార్టీ పెట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు జనరల్ సెక్రటరీ గా ఉన్నారు.

# ఘణంగా బెస్ట్ అవుట్ గోయింగ్ విద్యార్థుల వేడుక

### - అవార్డు అందుకున్న సెయింట్ ఆంథోనీ పాఠశాల విద్యార్థులు
### - విద్యార్థులను అభినందించిన పాఠశాల చైర్మన్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్డిసెంబర్ 2 (నిజం చెబుతాం)తెలంగాణ రాష్ట్ర బెస్ట్ అవుట్ గోయింగ్ విద్యార్థుల వేడుకలో పాల్గొన్న సెయింట్ ఆంథోనీ పాఠశాల విద్యార్థులు అవార్డును అందుకున్నారు.ఆదివారం హైదరాబాద్లో ప్రొఫెసర్ డా ఆనంద రావు ఎడ్యుకేషనల్ సొసైటీ ఆద్వర్యంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర 2024 బెస్ట్ అవుట్ గోయింగ్(పదవ తరగతి)విద్యార్థుల వేడుక రాష్ట్ర నలువైపుల నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.బెస్ట్ అవుట్ గోయింగ్ విద్యార్థుల వేడుకలో ధర్మసాగర్ మండలంలోని కరుణాపురం గ్రామానికి చెందిన సెయింట్ ఆంథోనీ పాఠశాల విద్యార్థులు హాజరయ్యారు. బెస్ట్ అవుట్ గోయింగ్ విద్యార్థి అవార్డును పాఠశాలకు చెందిన కొండోజు




సాయి సాహితి,సింగపురం వరుణ్ అను విద్యార్థులు డా మునీష్ జిందాల్ ఫౌండర్ సీఈవో హవర్ రోబోటిక్స్ ,డా జోష్న రావు ఆల్ ఇండియా ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ తెలంగాణా ప్రెసిడెంట్ చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు.అవార్డులు అందుకున్న విద్యార్థులను పాఠశాల చైర్మన్ రాజారపు ప్రతాప్,కరస్పాండెంట్ ప్రభుదేవ్ అభినందించారు. కార్యక్రమంలో సెయింట్ ఆంథోనీ పాఠశాల ప్రిన్సిపాల్ వేల్పుల అశోక్,వైస్ ప్రిన్సిపాల్ చాడ రాధిక రెడ్డి, అడ్మిన్ ఇన్చార్జి రేసు మధు, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల పాఠశాలల చర్మన్లు,ప్రధానోపాధ్యాయులు,విద్యార్థులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.